నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
3 జనవరి
2024
పేజీలు 8
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# ఇబ్బంది లేకుండా దీక్షా విరమణలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 2, మేజర్ న్యూస్ :** అమ్మవారి దర్శనం కల్పించడంతో పాటు ఇరుముడులు సమర్పణ, దీక్షా విరమణకు భవానీ దీక్షాధరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. ఈ నెల 3 వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ అమ్మవారి భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి కమాండ్ కంట్రోల్ రూంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే మిగతా 2లో

- 6, 7 తేదీల్లో రోజుకు లక్షకు పైగా భవానీ భక్తులు వచ్చే అవకాశం
- తలనీలాలు సమర్పించేందుకు కేశఖండన శాలల్లో 800 మంది బార్బర్లు
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



# మట్టిలో మాణిక్యాలను గుర్తిద్దాం

జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దుదాం

జిల్లాలో సజావుగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో...

# కొత్త అభ్యర్థి వైపు వైసీపీ అధిష్టానం చూపు..?

మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్‌ని ఎదుర్కొనటానికి వైసీపీ తన వ్యూహాన్ని మార్చుకోబోతున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుతం మంగళగిరి ఇన్చార్జిగా ఉన్న వైసీపీ అభ్యర్థి గంజి చిరంజీవికి సొంత పార్టీకి చెందిన ఆయన సామాజిక వర్గం నేతలే ఎసరు పెట్టబోతున్నట్లు తెలిసింది . దీంతో మంగళగిరి లో వైసీపీ రాజకీయం హాట్ హాట్ గా మారింది. అధిష్టాన వర్గం కూడా కొత్త అభ్యర్థిని రంగంలోకి. దించడానికి కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. గంజి సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొసనం శ్రీనివాసరావు కు వైసీపీలోని ఒక బలమైన వర్గం మద్దతు ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యూహం వెనుక మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఉడతా శ్రీను పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇలాంటి విపత్కర పరిస్థితిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి నిర్ణయం తీసుకుంటారు వేచి చూడాలి. ముందుగా నియమించినట్లు గంజి చిరంజీవి కే టికెట్ ఇస్తారా? లేదా కుంపటి పెట్టిన నేతల మాట విని. గంజిని మార్చి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారా? వేచి చూడాల్సిందే..... 2

మంగళగిరిలో రసవత్తర రాజకీయం

గంజికి గండి కొట్టే దిశగా అడుగులు

పావులు కదుపుతున్న ఉడుతా శ్రీను, కాండ్రు కమల



(మంగళగిరి, మేజర్ న్యూస్)

## గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థిగా బరిలోకి..

# మాజీ మహిళా ఐఏఎస్..!?



- మంత్రి రజనీని ఎదుర్కొనేందుకు టీడీపీ కొత్త ఎత్తు గడ
- మాజీ ఐఏఎస్ ఉదయలక్ష్మి పేరు ప్రచారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏపీలో అభ్యర్థుల ఎంపిక పై కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. హోరా హోరీగా మారుతున్న ఎన్నికల రాజకీయంలో జగన్ – చంద్రబాబు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. జగన్ తన పార్టీ అభ్యర్థులు, ఇంఛార్జ్‌ల మార్పు వేళ సామాజిక మిగతా 2లో...



(మొదటిపేజీ తరువాయి)



## మట్టిలో మాణిక్యాలను గుర్తిద్దాం

**జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దుదాం**

**జిల్లాలో సజావుగా ఆడుదాం ఆంధ్రా పోటీలు**

**పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 2, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జిల్లాలో ప్రణాళిక ప్రకారం సజావుగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం విజయవాడ, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పరిశీలించారు. క్రికెట్ పోటీలను పరిశీలించి.. క్రీడాకారులతో మాట్లాడారు. క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జీవితంలో క్రీడల ప్రాధాన్యాన్ని చాటిచెప్పి.. అవగాహన పెంపొందించి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలను జీవనశైలిలో భాగంగా చేసుకునేలా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి.. వారిని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దాలనే ఉన్నత లక్ష్యంతోనూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా యువత తమ క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్ఏ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బంది లేకుండా దీక్షా విరమణలు

(మొదటిపేజీ తరువాయి)

కనకదుర్గమ్మ అమ్మవారికి ఇరుముడులు సమర్పించి.. అమ్మవారి దర్శనం చేసుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భవానీ భక్తులు తరలివస్తారన్నారు. 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కఠోర నియమాలు పాటించిన అనంతరం అమ్మవారిని కనులారా వీక్షించుకోవాలనే భక్తుల కోరిక తీరేలా సంతృప్తికరంగా అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవానీ భక్తులు స్నానమాచరించేందుకు స్నాన ఘాట్లలో జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో పాటు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్నాన ఘట్టాల వద్ద భవానీ భక్తులు విడిచిన వస్త్రాలను ఎప్పటికప్పుడు తొలగించి ఆయా ప్రాంతాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. స్నాన ఘట్టాల వద్ద గజ ఈతగాళ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి మూడు రోజులైన బుధ, గురు, శుక్రవారాల్లో రోజుకు 50 వేల మంది.. చివరి రెండు రోజులైన శని, ఆదివారాల్లో రోజుకు లక్షకు పైగా భవానీ భక్తులు తరలివస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. భవానీ భక్తులు స్నానమాచరించేందుకు సీతమ్మవారి పాదాలు, దోభీఘాట్, పున్నమిఘాట్, భవాని ఘాట్లలో 800 షవర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమ్మవారికి తలనీలాలు సమర్పించే భవాని భక్తుల సౌకర్యార్థం కేశఖండన శాలలను ఏర్పాటు చేసి 800 మంది బార్బర్లను మూడు షిఫ్టులలో నియమించామన్నారు. స్నానఘాట్ల వద్ద మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో 200 మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయడం జరిగిందని.. అవసరమైన పారిశుద్ధ్య కార్మికులను నియమించి నిరంతరం పారిశుద్ధ్య పనులను నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. భవానీ భక్తులు ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదర్శన చేయడం జరుగుతుందని గిరి ప్రదర్శన మార్గాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం 17 లక్షల లడ్డూలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవడం జరిగిందని.. కనకదుర్గ నగర్‌లో 11 లడ్డూ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని.. రైల్వేస్టేషన్, బస్టాండ్, కొండపైన అదనంగా లడ్డూ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 15 లక్షల వాటర్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచామని గిరిప్రదర్శన మార్గం, క్యూలైన్లలో భక్తులకు నిరంతరం తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. వృద్ధులు, చిన్నారులకు పాలు, బిస్కెట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. భవానీ భక్తులు అమ్మవారికి 90 ఇరుముడుల స్టాండులను ఏర్పాటు చేయడం జరిగిందని.. అదనంగా మరో 10 స్టాండులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి రోజు 5 నుండి 6 వేల మందికి ఉచిత అన్నప్రసాదాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. నాలుగు హోమ గుండాలను ఏర్పాటు చేసి భక్తులు కొబ్బరికాయలు, పూజసామగ్రిని హోమగుండంలో సమర్పించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ ఈవో కేఎస్ రామరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎల్.రమ, కోటేశ్వరరావు, ఏఈవో రమేష్, ఏసీపీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్ధిగా బరిలోకి మాజీ మహిళా ఐఏఎస్..!?

(మొదటిపేజీ తరువాయి)

సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు అలర్ట్ అయ్యారు. జనసేనతో పొత్తు వేళ సీటు..అభ్యర్థుల ఎంపికలో తటస్థుల ప్రయో గం చేస్తున్నారు. అందులో భాగంగా అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ సారి సంక్షేమం, సామాజిక న్యాయం అస్త్రాలుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. 2019 ఎన్నికల్లో జగన్ అమలు చేసిన సోషల్ ఇంజనీరింగ్ భారీ మెజార్టీకి కారణమైంది. ఈ సారి టీడీపీ, జనసేన పొత్తుతో బీసీ, ఎస్సీ వర్గాలకు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగంగా మంత్రి విడదల రజనీ సీటు మార్చారు. 2019 ఎన్నికల్లో చిలకలూరి పేట నుంచి గెలిచిన రజనీకి ఈ సారి గుంటూరు పశ్చమం బాధ్యతలు అప్పగించారు. 2019లోనూ ఇదే సీటును జగన్ బీసీకి కేటాయించారు. ఆ ఎన్నికల్లో టీడీపీ నుంచి మద్దాలి గిరి గెలుపొందారు. తరువాత వైసీపీకి దగ్గరయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కడ రజనీకి సీటు ఖరారు కావటంతో చంద్రబాబు తటస్థుల కార్డు ఈ నియోజకవర్గంలో మరోసారి ప్రయోగించటానికి సిద్దమైనట్లు తెలుస్తోంది.






ఈ నియోకవర్గంలో టీడీపీ వరుసగా గెలుస్తోంది. 2009 ఎన్నికల్లో ఇక్కడ నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గెలిచారు. 2014, 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్దే గెలుపొందారు. ఈ సారి ఇదే పట్టు కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నుంచి బీసీ మహిళా అభ్యర్థి పోటీలో ఉండటంతో..టీడీపీ నుంచి రిటైర్డ్ మహిళా ఐఏఎస్ ఉదయలక్ష్మి బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 1999లో ఇదే నియోకవర్గం నుంచి తటస్థ కోటాలో డాక్టర్ శనక్కాయల అరుణకు అవకాశం ఇవ్వగా..గెలిచి మంత్రి అయ్యారు. ఇప్పుడు ఈ సీటు నుంచి ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో, బీసీ వర్గానికి చెందిన ఓ మహిళా ఐఏఎస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ అధికారిణి గతంలో గుంటూరులోనూ పని చేసారు. పొరుగు జిల్లాలో కలెక్టర్ గా పని చేసారు. సంక్షేమ శాఖలో సుదీర్ఘ కాలం అధికారిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. బీసీ వర్గానికి చెందిన ఈ మహిళా అధికారిణి భర్త రిటైర్డ్ ఐపీఎస్ అధికారి. నియోజకవర్గంలో ఈ ఇద్దరికీ బంధుత్వం ఉంది. దీంతో బీసీ మహిళా అధికారి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా సీట్ల పైన వచ్చే వారం చంద్రబాబు , పవన్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. దీంతో..అన్ని లెక్కలు కుదిరితే వైసీపీ నుంచి విడదల రజనీ పైన టీడీపీ అభ్యర్ధిగా మహిళా అధికారి పోటీ చేయటం ఖాయంగా కనిపిస్తోంది.

# కొత్త అభ్యర్ధి వైపు వైసీపీ అధిష్టానం చూపు..?

**మంగళగిరిలో రసవత్తర రాజకీయం**

**గంజికి గండి కొట్టే దిశగా అడుగులు**

**పావులు కదుపుతున్న ఉడుతా శ్రీను, కాండ్రు కమల**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ వైసీపీ రాజకీయం రసవత్తరంగా మారుతుంది. ఉత్కంఠ భరితంగా ఊహించని పరిణమాలు జరుగుతుండగా, వైసీపీ అధిష్టానం మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే సీటు కోసం కొత్త వ్యక్తి వైపు మొగ్గు చూపుతున్నట్లు జోరుగా ప్రచారం కొనసాగుతుంది. ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా, సీఎం జగన్ పై విమర్శనాస్త్రలు సంధించగా, టిడిపి వీడి వైసీపీ లో చేరిన గంజి చిరంజీవికి ఇటీవల సమన్వయ కర్త బాధ్యతలు అప్పగించారు. బీసీకి మంగళగిరి సీటు కేటాయిస్తామని ఆర్కే కు అధిష్టానం తెలియచేయటంతో కినుక వహించి పదవికి పార్టీకి రాజీనామా చేశారు. ఈ నేపధ్యంలో టిడిపిలో ఇన్ చార్జ్ గా, మున్సిపల్ చైర్మన్ గా పని చేసిన సందర్భంగా గంజి చిరంజీవిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. పార్టీ పదవులు, నామినేటేడ్ పదవులు, పోస్టులకు భారీగా అవినీతికి పాల్పొడ్డారనే ఆరోపణలు టిడిపి శ్రేణుల నుండి వినిపిస్తున్నాయి. 2019 ఎన్నికల అనంతరం మంగళగిరి టిడ్కో బాధితులు వందలాది మంది ఇళ్ల మంజూరుకు మా వద్ద 30 వేల నుండి లక్ష వరకు డబ్బులు తీసుకున్నారని గంజి నివాసం వద్ద బాధితులు నిరసన తెలిపి, ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో అవినీతిపై సిఐడి కేసు నమోదైయింది. మంగళగిరి కూరగాయల మార్కెట్ నిర్మాణంలో లబ్దిదారుల నుండి భారీగా నగదు వసూలు చేసి, నిర్మాణం చేయకపోవటంతో అధికారం పోయాక కొంత మొత్తం చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి.

**గతం వెంటాడుతున్న ఒంటరి పోరుబాట**

**కొనసాగిస్తున్న గంజి చిరంజీవి**

టిడిపి లో గంజి వ్యహరించిన తీరు, అవినీతి మరకలు వెంటాడుతున్నాయి. గతం వెంటాడుతున్న అందరిని కలుపుకునేందుకు యత్నిస్తూ గంజి చిరంజీవి ఒంటరి పోరాటం కొనసాగిస్తున్నారు. గంజి ధైర్యం, తెగువ, సమయస్ఫూర్తిని రాజకీయ మేధావులు ప్రశంసిస్తున్నారు. గంజి సామాజిక వర్గంలో వైసీపీకు చెందిన న్యాయవాది కొసనం శ్రీనివాసరావు గండి కొడుతున్నారు. మిక్సింగ్ వద్దు.....ప్యూర్ పద్మశాలీయా అంటూ మంగళగిరి వైసీపీ సీటు నాదే అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం కొనసాగిస్తూ గంజి టార్గెట్ గా పని చేస్తున్నారు.

**వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉడుతా శ్రీను, కాండ్రు కమల**

మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే సీటు కోసం మాజీ కౌన్సిలర్ ఉడుతా శ్రీను, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల గట్టిగా ప్రయత్నిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన ఉడుతా శ్రీనివాసరావు గతంలో టిడిపి కౌన్సిలర్ గా ఉన్న సమయంలో అప్పటి టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ , మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి అవినీతిపై పోరాటం చేశారు. అధికార పార్టీలో ఉండి గంజి అవినీతిని జీర్ణించుకోలేక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష, ధర్నా చేపట్టారు. పద్మశాలీయ సామాజికవర్గానికి చెందిన ఉడుతా శ్రీనివాసరావు గంజి వార్డులో రెండు మార్లు కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఉడుతా శ్రీనివాసరావు పేరు పరిశీలనలోకి రావటంతో రెండు వర్గాలైన వైసీపీ శ్రేణులు ఒక్కటయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**గ్రూపులు లేకుండా ఏకం చేస్తున్న వేమారెడ్డి**

పార్టీ దూరంగా ఉన్నా పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు ఆర్కే తప్పుకోవటంతో ఒక్కొక్కరూ వేమారెడ్డి బాట పట్టారు. గ్రూపులు లేవని అందరిని కలుపుకుని వెళ్తామని, మరికొందరూ సంక్రాతి నాటికి సర్దుకుని జగన్ బాటలో నడుస్తారని వేమారెడ్డి ఇటీవల అశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసిన ఆర్కే తన దారి తను చూసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆర్కే ను నమ్ముకున్న వైసీపీ అనుచరగణం ఒక్కొక్కరూ భ్రమలు వీడి జగన్ ఆదేశాలు మేరకు నడుచుకునేందుకు సన్నద్దం అవుతున్నారు. మరి కొందరూ అడ్డుపడిన అగేది లేదని నారా లోకేష్ వైపు మొగ్గు చూపుతున్నారు. నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డిలు అందరిని కలుపుకుని పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**మార్పు కొరుకుంటున్న వైసీపీ శ్రేణులు**

మంగళగిరి నియోజకవర్గ వైసీపీలో ఎమ్మెల్యే సీటు పద్మశాలీయ సామాజికవర్గానికి చెందిన కొత్త వ్యక్తికి ఇవ్వాలనే డిమాండ్ అధిష్టానం వద్ద బలంగా వినిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా నియోజకవర్గంలోని పార్టీ సామాజిక వర్గానికి చెందిన కీలక వ్యక్తులు తాడేపల్లి ఇంటికే నేరుగా వర్తమానం పంపించినట్లు విశ్వాసనీయ సమాచారం. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కీలక నేతలతో పాటు నియోజకవర్గంలోని కీలకమైన వైసీపీ నాయకత్వం కొత్త అభ్యర్ధిత్వం కోరుకోవటం కొసమెరుపు. ఏదేమైనా మంగళగిరి టిడిపి టిక్కెట్ డిసైడ్ కాగా, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి నెల చివరిలో పేరు మారుతందని జోరుగా ప్రచారం కొనసాగుతుంది. ప్రకటించే వరకు ఉత్కంట నెలకొని నియోజకవర్గంలో చర్చ కొనసాగుతూనే ఉంటుంది.



# 9వ రోజుకి చేరుకున్న శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు





**పెడన, మేజర్ న్యూస్ :** గ్రామ దేవత శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు నేటికి తొమ్మిదవ రోజుకి చేరుకున్నాయని ఈరోజు అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన రోజు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవాలు 11 రోజులకు గాను నేటికీ 9వ రోజుకు చేరుకున్నాయని చుట్టుపక్కల గ్రామాల నుండి మొక్కుబడులు ఉన్నవారు అమ్మవారికి భారీగా సిడిబండ్లను కట్టి ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకుంటారని తెలిపారు. 9వ రోజు జాతర మహోత్సవాలు రద్దీ దృష్ట్యా పోలీసు వారిని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుకు కోరామని పేర్కొన్నారు. ఆలయానికి చుట్టుపక్కల భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు ప్రాంగణమంతా విద్యుత్ దీపాలంకరణతో శోభాయ మానంగా జాతర మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. నాలుగవ తారీకు అనగా గురువారం రాత్రి 7 గంటలకు ఆలయానికి వెనుక భాగాన గల కోనేటిలో అమ్మవారికి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు,ధర్మకర్తల మండలి సభ్యులు,తదితరులు ఉన్నారు.



## పేదలకు ఆరోగ్యాన్ని అందజేసేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** పేదలకు ఆరోగ్యాన్ని అందజేసేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని ఎంపీపీ గద్దే పుష్పరాణి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో ఫేజ్ వైద్య శిబిరాన్ని గుడివాడ మండలంలోని బొమ్ములూరులో ఎంపీపీ మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్ కోరారు. అనంతరం వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి, అధికారులు ప్రజాప్రతినిధులు ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎంపీడీఓ వెంకటరమణ, ప్రభుత్వ వైద్యులు, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఫుడ్ డెలివరీలో సిగ్గి నెంబర్ వన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ ఆన్-డిమాండ్ కన్వీనియన్స్ ప్లాట్‌ఫారమ్ అయిన సిగ్గి విజయవాడలో ఫుడ్ డెలివరీలో టాప్ ట్రెండ్‌లను సృష్టించింది విజయవాడలోని పాక వైవిధ్యం, సౌలభ్యం ప్రేమను ప్రదర్శిస్తుంది. నగరంలో ఫుడ్ డెలివరీ కోసం సిగ్గి ఎంపిక చేసుకునే ప్లాట్‌ఫారమ్ అయితే డిన్నర్-టైమ్ ఫుడ్ డెలివరీలు నగరంలో అత్యంత ప్రాచుర్యం పొందాయి, ఇందులో బిర్యానీ వంటి వంటకాలు, అప్రికాట్ డిలైట్ వంటి డెజర్ట్‌లు ఎక్కువగా ఆర్డర్ చేయబడ్డాయి. నగరానికి చెందిన ఒక ఉత్సాహభరితమైన ఆహార ప్రియుడు 15,399 విలువైన ఒకే ఆర్డర్‌ని ఇచ్చాడు.అంటే ఆహారం మీద అతనికి ఎంత మక్కువ అర్థమవుతుంది నగరంలో అత్యధికంగా ఆర్డర్ చేయబడిన టాప్ 5 వంటకాలు చికెన్ దమ్ బిర్యానీ,ఇడ్లీ, చికెన్ ఫ్రైడ్ రైస్,సాదా దోస,చికెన్ ఫ్రై బిర్యానీ అప్రికాట్ డిలైట్ స్విగ్గీలో అత్యధికంగా ఆర్డర్ చేసిన ఏకైక నగరంఈ విజయవాడ, తర్వాత చోకో లావా కేక్, జీడిపప్పు బర్ఫీ, రస్మలై, బాదం పాలు. నగరంలోని తినుబండారాలు వివిధ డెజర్ట్‌లు, భోజనాలను ఆర్డర్ చేశాయి, ఈ సందర్భంగా స్విగ్గీ నేషనల్ బిజినెస్ హెడ్ వి.పి సిద్ధార్థ్ బకూ మాట్లాడుతూ, "విజయవాడలో ఇడ్లీ, చికెన్ దమ్ బిర్యానీలు ఎక్కువగా ఆర్డర్ చేయడం ద్వారా దాని పట్ల తనకున్న ఇష్టాన్ని తెలియజేస్తున్నందున, స్విగ్గీ నగరం యొక్క ఆహారానికి ప్రముఖ సౌకర్యవంతమైన ప్లాట్‌ఫామ్ కావడం గర్వంగా ఉంది. ఔత్సాహికులు, అసాధారణమైన పాకశాస్త్ర అనుభవాలను అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తూ. సౌలభ్యం, ఆనందంపై మా దృష్టితో, మేము విజయవాడ యొక్క వైబ్రెంట్ పాక ల్యాండ్‌స్కేప్‌ను అందించడానికి అంకితభావంతో ఉన్నామని అన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం పెదప్రోలు శివారు చైతన్య నగర్‌లో నూతన సంవత్సరంలో వేడుకల్లో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన ఘనపై అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం శేషుబాబు పరామిర్శించి మహిళలపై గ్రామ వాలంటరీ కొక్కిలిగడ్డ సుధాకర్, కొల్లూరి గోపి అనే వ్యక్తులు దాడి చేసి గాయపరచడం అమానుషమని వారిని కఠినంగా శిక్షించాలని శేషుబాబు అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్రపోలు గ్రామానికి చెందిన ముక్కు ఏడుకొండలు భార్య ముక్కు రాణిలను శేషుబాబు పరామర్శించారు. ఆయన వెంట తుంగల నరేష్, గుడివాక రామాంజనేయులు లతో పాటు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టీడీపీలకు అవకాశం ఇవ్వండి

### జనసేన ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి



**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాలపాడు గ్రామంలో జాబిశెట్టి సతీష్ ఆహ్వానం మేరకు ఉప్పలమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి కొలువు వేడుకకు నందిగామ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి గ్రామస్తులతో మాట్లాడుతూ అక్కడి సమస్యల గురించి చర్చించారు. లింగాలపాడు గ్రామంలోని గ్రామస్తులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. తాగునీరు సాగునీరు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే మార్గం ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని తెలియజేశారు.గ్రామంలోని నీళ్లు ట్యాంకు ఏదైతే ఉందో గత ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జగన్మోహన్ రావు కొత్త నీళ్ల ట్యాంకర్ కట్టిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ కనీసం పాత ట్యాంకు మరమ్మత్తులు కూడా చేయలేదని అక్కడికి గ్రామస్తులు తెలియజేశారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి సైడ్ కాలువలు క్లీన్ చేయకపోవడం వల్ల దోమల బెడద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వానికి అవకాశం ఇస్తే రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గాల దిశగా కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుడుపుగంటి రామారావు, టౌన్ అధ్యక్షుడు తాటిశివకృష్ణ, ఉపాధ్యక్షులు సింగంశెట్టి పవన్, కోమవరపు నరసింహస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి తెప్పలి కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి తాడిబోయిన సూర్య తేజ, కొంగర రామకృష్ణ, ముత్యం సాయిరాం, జాబిశెట్టి మధుసూదన్ రావు, ఉప్పు మధుబాబు, కొంగర హరినాథ్, మాజీ టిడిపి ఉపసర్పంచ్ ఉప్పు వెంకటేశ్వర్లు, బండి రమేష్, ముత్యం నరసింహారావు,వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండల కేంద్రములో క్లస్టర్-6 పరిధిలోని 129,131 బూత్‌లలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచనల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరావు(బుల్లి), బెజవాడ గణపతి, ప్రతి ఇంటికి వెళ్ళి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కింద ప్రతి కుటుంబానికి ఎంత ప్రయోజనం కలుగుతుందనే విషయాలను వివరిస్తూ భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె



**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకపక్క రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తా ఉంటే వైసీపీ నాయకులు అధికారులు పోటీ కార్మికులను తీసుకొచ్చి కార్మికుల సమ్మెను ఇచ్ఛిన్నం చేయటానికి చూస్తా ఉందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికుల పెట్టటం ప్రభుత్వానికి సరైనది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కార్మికులకు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కావటం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేదు, ప్రమాద బీమా సౌకర్యం లేదు, ఇంజనీరింగ్ విభాగం పనిచేస్తున్న కార్మికులకు రిస్క్ వెళితే అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేల్పుల ఎసోబు,మున్సిపల్ వర్కర్ నాయకులు సైదా ,రాజరత్నం, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారుల కళ్ళలో ఆనందమే జగన్ లక్ష్యం



**వత్సవాయి జనవరి 2 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మండల వ్యాప్తంగా పెరిగిన 3000 పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూబిప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తుండడంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి అవ్వాతాతలు,వితంత వులకు అందజేస్తున్నట్లు తెలిపారు.గత టీడీపీ పాలనలో ఎవరైనా పింఛన్‌దారుడు మృతిచెందితేనే కొత్త పెన్షన్ మంజూరయ్యేదన్నారు. నేడు జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1.18 లక్షల మందికి నూతన పెన్షన్లు మంజూరు అవ్వగా అందులో వత్సవాయి మండలానికి 163 పెన్షన్లు మంజూరయ్యాయి అని ఆయన తెలిపారు. వత్సవాయి మండల వ్యాప్తంగా సుమారుగా 8,000 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా నెలకు 3 కోట్ల అవ్వ తాతలకు పెన్షన్ మొదటి తారీకునే అందివ్వడం జరుగుతుందని, దేశంలో అత్యధికంగా పెన్షన్ అందజేస్తున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పిపి కొలుసు రమాదేవి తిరుపతిరావు, జడ్పీటిసి సభ్యురాలు యేశపోగు దేవమణి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపిలు కాటేపల్లి రామలక్ష్మి, కొలికపోగు వెంకటేశ్వర్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రమేష్ బాబు, మండల సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష రమేష్, ఏపిఎం సుధారాణి, గాదెల రామారావు, భూక్యా రాజానాయక్, కాటేపల్లి రవికుమార్, గుత్తా శంకరరావు రాయల శ్రీను, రంగిశెట్టి ముత్తయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభచాటిన గన్నవరం విద్యార్థినులు

**గన్నవరం, జనవరి 2, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో 2023, డిశంబర్ 23, 24, 25 తేదీలలో గుంటూరు జిల్లా తెనాలి లో జరిగిన అంతర జిల్లా హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ విద్యార్థినులు ఎన్.వి. భార్గవీ, వి. కైరునున్నీసా (10వ తరగతి) లు పాల్గొని బంగారు పతాకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని డి. ఝాన్సీ రాణీ తెలిపారు. అలాగే 2023 డిశంబర్ 27, 28 తేదిల్లో అన్నమయ్య జిల్లా రైల్వే కొడూరు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, 17, 19 విభాగాలల్లో రాష్ట్ర స్థాయి లో టంగ్ టా మార్షల్ ఆర్ట్సలో తమ పాఠశాల విద్యార్థినులు మానికొండ సాయి సత్య చిన్మాయ్ (8వ తరగతి) అండర్ 17 విభాగంలో, దొంతు మాద్విత (7వ తరగతి) అండర్- 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే తమ ప్రతిభ ప్రదర్శించి బంగారు పతాకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వీరు ఇరువులు ఈ నెల 10వ తేది నుంచి 16 వ తేది వరకు దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి.డి. గీతా, నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమానికి నాంది చేనేత ఉద్యమం



**పెడన, మేజర్ న్యూస్ :** చేనేతను అడ్డుపెట్టుకుని పదవులు వచ్చిన తర్వాత చేనేతను విస్మరిస్తున్నారని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆల్ ఇండియా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కోదాటి నారాయణ రావు అధ్యక్షతన ది సర్వోదయ చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులకు సంబంధించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు సంబంధించిన ముడి సరుకులు రంగులు, రసాయనాలు, పై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పనులు విధిస్తుందని అనంతరం తయారైన వస్త్రాల ఎగుమతి పై కూడా ఇటువంటి పనులు విధించడంతో చేనేత పరిశ్రమ పూర్తిగా కుంటుపడుతుందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికింది చేనేత ఉద్యమేనని అంటూ స్వతంత్ర పోరాట ఉద్యమాల రోజుల్లో విదేశీ వస్త్రాల బహిష్కరించి స్వదేశీ వస్త్రాలనే వాడాలి అని భారీ ఉద్యమాలు చేశారని తెలిపారు. చేనేత పరిశ్రమలు పరిరక్షించే పథకాలు కావాలన్నారు. నేతన్న నేస్తం ద్వారా కేవలం కార్మికునికి 24 వేల రూపాయలు వస్తున్నాయ తప్ప దానికి సంబం ధించిన వస్త్ర తయారీలో ముడీ సరుకులకు విపరీతమైన పన్నుల రూపంలో వందల కోట్లు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘాలు పూర్తిగా అప్పుల్లో కురుకు పోయాయని సహకార సంఘాలకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎన్నోసార్లు మంత్రులను, ముఖ్యమంత్రులను, కేంద్ర మంత్రులను, చేనేత శాఖ మంత్రులను, కలిసి వినతులు అందించిన ఏమాత్రం ప్రయోజనం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్ట హేమ సుందర రావు,పేరిశెట్టి ఉమాకాంతం, అడ్డాడ ప్రసాద్, తుమ్మ కొండయ్య,ఆకురాతి జనార్దన్ రావు,బల్ల గురునాధరావు, భూసం బాలసుబ్రమణ్యం, కుర్మా విజ్ఞాశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## 17 వ పాశూరాం వినిపిస్తున్న మొవ్వ రఘుశేఖర్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ధనుర్మాస ఉత్సవాల్లో 17 వ తిరుప్పవై భక్తులకు వివరించారు. గత నెల 17వ తేది నుండి జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మోదుమూడి రామాలయం వద్ద 17 వ తిరుప్పవై పాశూరాం తెలుగు అర్ధంతో మొవ్వ రఘుశేఖర్ గోదా ఆండాల్ తిరువడి గళ్ శరణంపై వివరించారు. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి రోజు ఉదయం పలు దేవాలయాల్లో ధనుర్మాసం నెల రోజుల పాటు తిరుప్పవై పాశూరాం తెలుగు అర్ధంతో వివరించడం జరుగుతుండగా భారీగా గ్రామస్థులు తరలివచ్చి పాశూరాలను వాటి యొక్క అర్ధాన్ని తెలుసుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు.

# పట్టణ పరిధిలోని 11వేల 429మందికి నేటి నుంచి రూ.3వేలు పింఛన్





**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. గుడివాడ పట్టణ పరిధిలో ఈనెల నుంచి కొత్తగా 233మంది లబ్ధిదారులకు మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పెన్షన్ నగదు అందుకుంటున్న వృద్ధుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోవు రెండు నెలల్లో సీఎం జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున అందించనున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. గుడివాడ పట్టణ పరిధిలో 11వేల 429మంది లబ్ధిదారులకు నేటి నుండి పెరిగిన రూ. 3వేల పేన్షన్ నగదును వాలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందచేస్తామని కమిషనర్ వి మురళీకృష్ణ తెలియజేశారు. బుధవారం నుండి గుడివాడ పట్టణ వ్యాప్తంగా వైయస్సార్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తామని కూడా కమిషనర్ తెలియజేశారు. రోజుకు రెండు వార్డుల చొప్పున నిర్వహించే శిబిరాల సమాచారాన్ని వాలంటీర్ల ద్వారా ముందుగానే ఆయా వార్డుల ప్రజలకు తెలియజేస్తామన్నారు. అలాగే ప్రభుత్వం పెంచిన 25 లక్షల ఆరోగ్యశ్రీ నూతన కార్డులను రేపటి నుండి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మహిళా సమైక్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి నారాయణరెడ్డి, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు, పార్టీ నాయకులు వీరిశెట్టి నరసింహారావు, చుండూరి శేఖర్, అల్లం రామ్మోహనరావు, అల్లం సూర్యప్రభ,మెండా చంద్రపాల్, అగస్త్యరాజు కృష్ణమోహన్, మూడేడ్ల ఉమా, వెంపటి సైమన్, జోగ నాగేశ్వరరావు, పురపాలక సంఘ అధికారులు, వేలాదిగా పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గనిఆత్కూరులో గడపగడపకు మన ప్రభుత్వం







**కంచికచర్ల జనవరి 2 మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి వెళ్తూ ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక లబ్ధి వివరాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే ఉద్దేశం తోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. వివక్ష, లంచాలకు తావు లేకుండా పారదర్శక పాలన అందుతుందని తెలిపారు. చంద్రబాబు పాలనలో దోచుకోవటం దాచుకోవడం పంచుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పాలనంత అవినీతిమయం అని విమర్శించారు. మహిళలకు పెద్దపీట వేస్తూ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని జమ చేస్తూవారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా వైయస్ జగన్ పనిచేస్తున్నారన్నారు.జగనన్న పాలనలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ సిబ్బంది అంతా ప్రజల ఇళ్ళ ముందుకు వెళ్లి పథకాలు అందిస్తున్నారని తెలిపారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**గొల్లపూడి సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 క్యాంపు నిర్వహణ**

**రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**





**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని మరింత చేరువ చేసేందుకు శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం మైలవరం నియోజకవర్గంలో మంగళవారం ప్రారంభమైంది. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యసేవలు పొందుతున్న రోగులను పరామర్శించారుఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూగత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలకు వారి ఇంటి ముంగిటిలోనే పరిష్కారాన్ని, వైద్య సేవల్ని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్సల వ్యయం పరిమితిని సీఎం జగనన్న రూ.25 లక్షలకు పెంచారని అన్నారు.రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన సందర్భాలలో నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ఈ బాధ్యతను పూర్తిగా ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్ఓలు, ఎఎన్ఎంలు తీసుకుంటారని అన్నారు. చికిత్సానంతరం పేషెంట్లకు అవసరమైన కన్సల్టేషన్ సేవలతో పాటు అవసరమైన మందుల్ని కూడా వారికి అందజేస్తారన్నారు. వైద్య ఆరోగ్య సేవల్ని అందించే విషయంలో ఏ ఒక్క గ్రామాన్నీ వదిలి పెట్టరాదన్న లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేషెంట్లందరినీ ఆరోగ్య శిబిరాలనుండి సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులలోని ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటుందన్నారురెండోదశ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవల్ని అందించనున్నారని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకద్రోహి ఆర్కే మోసపూరిత మాటలకు మోసపోకండి : పచ్చల శ్యామ్ బాబు

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ( ఆర్కే) నమ్మకద్రోహి అని అతని మోసపూరిత మాటలకు మోసపోకండని వైకాపా నాయకులు పచ్చల శ్యామ్ బాబు అన్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంచలన వ్యాఖ్యలు చేసి ఆర్కే తీరుపై దుమ్మెత్తిపోశారు. ఆర్కే ను ఎస్సీ ఎస్టీ బీసీల ద్రోహిగా అభివర్ణించారు. ధళితులు, మైనార్టీలు, బీసీలంటే ఆర్కే చులకన భావం అన్నారు. రాజకీయంగా వాడుకుని వదిలేయటం ఆర్కే నైజం అన్నారు. ఆర్కే ముసుగు మూడు రూపాలు అన్నారు. దగ్గర నుండి చూసిన వారికి అర్ధం అవుతుందని తెలుసుకునేలోపే అందపాతాళంకు వెళ్లిపోతామని అన్నారు. పద్మశాలీయులపై ఆర్కే చూపేది కపట ప్రేమే అన్నారు. ఆర్కే సత్యహరిచంద్రుడేమి కాదన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఓటు లేదు , ఇల్లు లేదు రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచారు. 2019 ఎన్నికలలో రెండు కోట్ల రూపాయలు ఓట్ల కొనుగోలుకు నవులూరుకు పంపారు.



మంగళగిరి నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలు తీసుకువచ్చారు.

మంగళగిరిలో టిడిపి బీసీ నేత ఉమా యాదవ్ హత్యకు ఎమ్మెల్యే ఆర్కేనే కారణం అని శ్యామ్ బాబు ఆరోపించారు. హత్యకు ముందు కాల్ రికార్డులను పరిశీలిస్తే దొరికి పోతాడని అన్నారు. కొన్నాళ్లు ఉమా యాదవ్ సోదరుడిని దగ్గరికి తీశావు, మరికొన్నాళ్లు తోట శ్రీనివాసరావు ను దగ్గరకు తీశావు. ఏనుగ కిషోర్ అనే వ్యక్తికి ఉమా యాదవ్ హత్యకు ఏ విధమైన సంబంధం లేదు. రాజకీయ కక్ష సాధింపులతోనే హత్య కేసులో ఇరికించావు. కక్ష సాధింపు రాజకీయాలకు బలి అయ్యేది కార్యకర్తలే అన్నారు.

**ఆర్కే ఎమ్మెల్యే పదవి కాంక్షతోనే రాజీనామా నాటకం.**

మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా గంజి చిరంజీవిని ప్రకటిస్తున్న సమయంలో ఆర్కే రాజీనామా కు అర్ధం ఏమిటి ? అని ప్రశ్నించారు. వేలాది కోట్లకు అధిపతివి నీకు ఏడు, ఎనిమిది కోట్లు ఓ లెక్కా? స్వపక్షంకు చెందిన పార్టీ కాంట్రాక్టర్ల కు బిల్లులు రాకుండా అడ్డుకుంది నీవుకాదా ? 7 కోట్ల బిల్లులు రానందుకు పదవికి, పార్టీకి రాజీనామా చేశావా? ఆర్కే బాధితులుగా వైకాపాను వీడి టిడిపిలో చేరిన బీసీ సామాజికవర్గానికి చెందిన కటాబత్తుని నిర్మల, సాగర్ లకు సోషల్ మీడియాలో మీ తొత్తులతో లక్ష, లక్ష రేటు కట్టించావు ప్రచారం చేయించావు.. నీ వు పార్టీ మారతాను అంటున్నావు.. నీ రేటెంత ? అన్నారు. మంగళగిరి నియోజకవర్గ వైకాపా ను మూడు ముక్కలుగా చేసి పార్టీ క్యాడర్ ను చెట్టుకొకరిని పుట్టకోకరిని చేశాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# 22వ రోజుకు చేరిన అంగన్వాడీ ల నిరసన



తాడికొండ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన తాడికొండ గ్రామంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అండ్ సిఐటియు వారి ఆధ్వర్యంలో నిరసన దీక్ష 22వ రోజుకు చేరుకోవడం జరిగినది ఈ సందర్భంగా వారు 22 రోజుల నుంచి నిరవధికసమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం ఏ విధంగా స్పందించకపోవడంపై నిరసన తెలియజేయుటకు దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి మా న్యాయమైన కోరికలు తీర్చే వరకు ఈ ఉద్యమం ఆగదని తెలియజేశారు ఈ నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు జనసేన నాయకులు కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు తాడికొండ మండలం జనసేన అధ్యక్షులు గులక వరపునరేష్ సిపిఐ నాయకులు చింతల భాస్కరరావు ధనేకుల హరిబాబు రామినేని సాంబశివరావు బుల్ల ప్రభుదాసు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో 500 రోజుకి చేరిన అన్న క్యాంటిన్



తాడేపల్లి మేజర్ న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి నులకపేటలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ మంగళవారం 500 రోజుకి చేరుకుంది. ఈ సంద ర్భంగా టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ మంగళగిరి నియోజక వర్గంలో 27 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రతి పక్షంలో ఉండి అన్న క్యాంటిన్ ద్వారా పేదలకు భోజనం అందచేస్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దారా దాసు, ముమ్మిడి సత్యనారాయణ,ఓలేటి రాము,జంజు మరియ దాసు, అద్దంకి మురళి, గోర్ల వేణుగోపాల్(7) రెడ్డి,కేళి వెంకటేశ్వర రావు, కొయ్యగుర మల్లేశ్వరరావు కాటాబత్తుని నిర్మల-సాగర్, ఇట్టా భాస్కర్, సైకం నీలిమాదేవి, బెజ్జం రామకృష్ణ,చాంద్ భాష, సైదా హుస్సేన్, నాగుల్ మీరా,జిన్నా,ఇలియాజ్, కొర్రపాటి రమణ, బుదాల రవి,తోట సాంబశివరావు,పోతబత్తిన శ్రీను, కొరపాటి విజయ్,కూరపాటి నాగరాజు, షేక్ రఫి,జి.నాగేశ్వరరావు, దర్శి హరికృష్ణ,షేక్ అమీర్, రాంబాబు, ప్రసాద్, చిన్ని,దుబాయ్ మస్తాన్, బాజీ,బాబా వలి, ఇస్మాయిల్, షేక్ బాజీ ,శ్రీనివాస్ మాస్టర్, చిన్న దుర్గారావు, నరసింహ,అన్నెం కుసుమ,నూర్జహాన్,భాగ్యలక్ష్మి,కృష్ణవేణి,మాలిక, ఊర్మిళ, ఆదిలక్ష్మి, విశాలాక్షి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడి ఏటీపీఎం హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి మంగళవారం కంప్యూటర్స్, బీరువాలు, కుర్చీలు ఆట సామాగ్రి అందచేశారు. ప్రవాసాంధ్రుడు వలివేటి సత్యనారాయణ కుమారుడు సుహాస్ వలివేటి ఇంటర్న్‌షిప్ ద్వారా తను సంపాదించిన డబ్బులు మొత్తం 2.50 లక్షల రూపాయలతో పాఠశాలకు కావలసిన కంప్యూటర్స్, బీరువాలు, కుర్చీలు,వివిధ రకాల క్రీడలకు సంబంధించిన ఆటసామగ్రి, క్రీడా దుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ ఫా. పి. అంథోని, హెడ్ మాస్టారు, జోజయ్య, రిటైర్డ్ హెడ్ మాస్టారు సెల్వరాజు, పాఠశాల పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా షేక్ ఆరిఫ్

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పెదకాకాని గ్రామానికి చెందిన షేక్ ఆరిఫ్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ 2019 నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా తన కర్తవ్యాన్ని శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని అన్నారు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాగంటి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరిఫ్ సామాన్య కార్యకర్తగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళటానికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సహకారంతో పెదకాకాని 16 వ వార్డులో విజయం సాధించి బాజీ నగర్ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న హజరత్ బాజీ షహీద్ దర్గా ప్రధాన రహదారి ఎన్నో ఏళ్ల నుండి నిర్మాణానికి నోచుకోకపోవడం దర్గాకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులుపడుతుండటంతో దర్గా రోడ్డు నిర్మాణం రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువల నిర్మా ణం కొత్త మంచినీటి పైప్ లైన్లు రోడ్డుకు ఇరువైపులా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం వంటి మౌలిక వసతుల కల్పన వంటి మౌలిక అవసరాల అవశ్యకతను స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దృష్టికి తీసుకొని వెళ్లి ఎమ్మెల్యే సహకారంతో నిధుల విడుదల కోసం ప్రయత్నం చేసి విడుదలైన నిధులతో పనులు త్వరిగతిన పూర్తి అయ్యే విధంగా స్థానికులతో కలిసి తన వంతు సహకారాన్ని అందించారన్నారు విద్య వైద్య వ్యవసాయ రంగంలో సమూల మార్పుల కోసం



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన నాడు నేడు కార్యక్రమంలో బాజీ నగర్ ప్రాథమిక పాఠశాల ముఖచిత్రాన్ని మార్చడానికి ఆరిఫ్ కృషి చేశారన్నారు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు 16 వార్డులోని సుందరయ్య కాలనీలో నూతన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టారని అన్నారు నిత్యం గ్రామాభివృద్ధి కోసం ఆలోచన చేసే షేక్ ఆరిఫ్ కు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఆరిఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా పరిషత్ సభ్యురాలు గోళ్ళ జ్యోతి పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఆలపాటి రాఘవ మండల పరిషత్ కో ఆప్షన్ నెంబర్ షేక్ జాకీ హుస్సేన్ పెదకాకాని గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూపారాణి వైసిపి నాయకులు సుంకర కృష్ణారెడ్డి గోళ్ళ శ్యామ్ ముఖర్జీ స్థానికులు పఠాన్ మస్తాన్ ఎండి బ్రదర్ భాష షేక్ యూసుఫ్ భాష షేక్ రసూల్ షేక్ షరీఫ్ నరేంద్ర తదితరులు ఉన్నారు

# బ్రాహ్మణుల కొరకు వివాహ పరిచయ వేదిక



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరులో ఈనెల 7వ తేదీన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక.. ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు రంగావఝ్జల లక్ష్మీపతి మంగళవారం విలేకరుల సమావేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రాహ్మణ సేవా సమితి మరియు వైష్ణవి క్యాటరర్స్ హైదరాబాద్ వారిచే సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉచిత బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక కొరకు ముద్రించిన కళ్యాణవాణి ప్రత్యేక సంచికను కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. జనవరి 7వ తేదీ ఆదివారం, సంపత్ నగర్, శ్రీ శారదా పరమేశ్వరి దేవాలయంలో బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలియజేశారు. 2000 మంది వధువుల వివరాలు, 4000 మంది వరుడు వివరాలతో రూపొందించిన సమాచారం సిద్ధంగా ఉందని నిర్వాహకులు తెలియజేశారు. ముందస్తు రిజిస్ట్రేషన్ చేయించుకొనని వారు స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని, బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి ఉచిత బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక మరియు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా జనవరి 10వ తేదీన బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయం వద్ద బ్రాహ్మణ మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు రంగావఝ్జల లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు గొల్లపూడి రామకృష్ణారావు, కార్యదర్శి తుళ్లూరు ప్రకాష్, కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ, సభ్యులు నందిరాజు పాండురంగారావు, పాతూరి శ్రీనాథ్, ముక్కామల మారుతీ రామ్ గోపాల్, కటకరాజు వెంకట సాయిబాబు శర్మ, వేదాంతం వెంకట వినోద్ కిరణ్ పాల్గొన్నారు.

# తాడేపల్లిలోపలుసచివాలయాలను పరిశీలించిన : దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కృష్ణ నగర్, నులకపేట, డ్రైవర్స్ కాలనీ సచివాలయాలను మంగళవారం వైసీపీ ఎంటీఎంసి నగర అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో పనితీరునుఅడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగాసచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరె బాబు, మాచర్ల అబ్బు, స్నేహ సంధ్య, దర్శి విజయశ్రీ, నాయకులు మేకా అంజిరెడ్డి, దర్శి రమేష్,యూ కళ్యాణ్, సుబ్బు, శ్రీనివాసరాజు, మల్లేశ్వరరావు,తాతరావు, రోడ్డా ఎలీషా,సుందరరావు,షఫీ,రాజారావు,నాని తదితరులు పాల్గొన్నారు.

## కుల రాజకీయాలు మానుకో - టీడీపీ బిసి నేతలు

గుంటూరు మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గ టీడీపీ బిసి నేతలు మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప్పుటూరి పేరయ్య, ఆడక శ్రీనివాస్, చంద్రగిరి బాబు వారు మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో డిసెంబర్ 31 అర్ధరాత్రి జరిగిన గొడవలు మొత్తం వైసీపీ డైరక్షన్ లో జరిగినట్లు మేము భావిస్తున్నాము ఎందుకంటే వీళ్ళ నాయకుడు "జగన్ రెడ్డి" చూపించిన కోడికత్తి, బాబాయి హత్య ద్వారా సానుభూతితో రాజకీయ లబ్ధి పొందాలనుకునే దుష్ట ఆలోచన వీరికి ఉంది. గుంటూరు నగరంలో ఇన్నేళ్ళ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కార్యాలయాల మీద ఎవరు కుడా దాడులు చేసుకున్న పరిస్థితిలేదు. కొత్తగా గుంటూరు నగరంలో అలజడులు సృష్టించి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసారు. అసలు ఈ గొడవలకు మూలం గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో టిడిపి అభిమానులను, పచ్చ చొక్కా, పచ్చ టి షర్ట్ ధరించిన సామన్య ప్రజల పై వైసిపి నేతలు దాడులు చేసిన మాట వాస్తవమా ? కాదా ? దీనికి సంబంధించిన వీడియోలు ప్రధాన న్యూస్ చాన్నాళ్ళలో ప్రసారం అయ్యిన వైసిపి నేతల పై పోలీసులు కేసు పెట్టారా ? ప్రతి సంవత్సరం సాయిబాబా రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రజలు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటారు. ఎప్పుడు లేని విధంగా అక్కడ బారికేడ్లు పెట్టి, వారిని అక్కడి నుండి పోలీసుల ద్వారా తరిమివేయటం మీ నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ఈ కార్యక్రమంలో చంద్రగిరి బాబు, ఉప్పుటూరి పేరయ్య, అడక శ్రీనివాస్ రావు, తెల్లగోర్ల అప్పారావు, గాలం వెంకటేశ్వర్లు,ఉప్పథల సాంబ, రాళ్లబండి రామరాజు, మల్లె ఈశ్వర్, గట్టి శ్రీను, కంచర్ల శ్రీనివాస్, ఓర్సు శ్రీను, బత్తుల జాన్ సైదా, తురక గురువులు,మునగా గణపతి, యలంనుంచిలి సాంబశివరావు, పులి కృష్ణ,గొడుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటం



పెదకాకాని మేజర్ న్యూస్ : పాలకుల అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటనగా మారిందని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి ఆరోపించారు పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామంలో ప్రధాన రహదారి వెంట విద్యుత్ తీగాలు చాలా క్రిందకి వున్నాయి ఈ తీగాలు వల్లన స్కూల్ వెళ్లే బస్సులు, గానీ వ్యవసాయం చేసే ట్రాక్టర్లు గానీ, పశువులకు మేత ట్రాక్టర్లు గాని, ఆటో పైన నుంచున్న అవి మనుషు లకు తలుగుతాయని వాటిని మార్చాలి అని ఈ ప్రభుత్వ అధికారాలులకు అనేక సార్లు అర్జీలు పెట్టిన ఇంతవరకు చర్యలు తీసుకోవపోవటంతో ఈ రోజు పశువులకు ఆహారం తెచ్చే ట్రాక్టర్ కు ఈ విద్యుత్ తీగాలు తగిలి కాలిపోయినది అని వలివేటి మురళీకృష్ణ అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఏమైనా పర్వాలేదు గానీ మాకు ఆదాయము వచ్చే వాటి గురించి ఆలోచిస్తామని అనటానికి ప్రత్యక్ష ఉదాహరణ ఈ రోజు ప్రధాన రహదారిపై ట్రాక్టర్ తగలబడటం అన్నారు ఈ రహదారిపై మట్టి మాఫియా లారీలు ట్రాక్టర్లు అనేక నిత్యంగా తిరుగుతున్నాయి. ఈ వాహనాలు ఎప్పుడు కరెంటు స్తంభాలకు గుద్దుతాయి ఆ తీగల తెగి మాకు ఏమన్నా ప్రమాదం జరుగు తుందని నిత్యం ఆలోచిస్తూ బిక్కుబిక్కు మంటూ ప్రజలు జీవిస్తున్నారని వారు అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ తీగలు సరిచేసి పైకి పెట్టాల్సిందిగా అన్ని అర్జీలు పెట్టిన వాటిని పరిష్కరించటంలో ఈ ప్రభుత్వ వైఫల్యం చెందని ఆరోపించినారు.

## గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర పరిధిలో వరస దొంగతనాలకు పాల్పడిన షేక్ చిన్న మాబు సుభాని అనే వ్యక్తిని మంగళవారం పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలను స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి వెల్లడించారు. ఫిరంగిపురం మండలం బేతపూడి గ్రామానికి చెందిన బాబు సుభాని జల్సా లకు అలవాటు పడ్డాడు. ఒంటరిగా ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని గొలుసు దొంగతనాలకు పాల్పడ్డాడు. పట్టాభిపురం స్టేషన్ పరిధిలో వరుసగా ఆరు చోరీలకు తెగపడ్డాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇతన్ని గుర్తించినట్లు చెప్పారు. ఇతని నుంచి మూడున్నర లక్షల విలువైన 66 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి వివరించారు. ఇప్పటివరకు ఇతనిపై ఎక్కడ కేసులు లేవని స్పష్టం చేశారు. ఆరు బయటకు వచ్చినప్పుడు మహిళలు జాగ్రత్తగా ఉండాలని డిఎస్పి ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో సీఐ వీరేంద్రబాబు, ఎస్సై ఏక్ నాథ్ పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కులను హరించే జీవో 512 ను వెంటనే రద్దు చేయాలి



మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రజా వ్యతిరేక, భూ యాజమాన్య హక్కులను హరించి వేసే ,రాజ్యాంగం ప్రసాదించిన చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రభుత్వ జీవో 512 ను తక్షణమే రద్దు చేయాలని మంగళగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొడ్డక బ్రహ్మానందరావు, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కూరపాటి మురళీ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ సర్కార్ ఇటీవల భూమి హక్కుల యాజమాన్య చట్టం 2023 పేరుతో గత ఏడాది అక్టోబర్ 31న జీవో నెంబర్ 512 ను అమలులోకి తీసుకువచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు బయట. రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నేటి దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నాదుల. లెనిన్ బాబు, న్యాయవాదులు చిలకా శ్రీధర్, గుర్రం రామారావు, మాలపాటి సురేంద్రబాబు, ప్రత్తిపాటి పానకాలు కూర్చున్నారు. పలువురు న్యాయవాదులు దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షల నుదేశించి దొడ్డక బ్రహ్మానందరావు, కూరపాటి. మురళీ రాజు, హైకోర్టు న్యాయవాది రవికుమార్,శిఖా.సురేష్ తదితరులు మాట్లాడుతూ ఇది చీకటి జీవో అని అభివర్ణించారు. ఇది దుర్మార్గమైన చట్టం అని మండిపడ్డారు. ఈ చట్టంలో అత్యంత ప్రధానమైన, ప్రమాదకర నిబంధనలు ఉన్నాయన్నారు. వ్యవసా య భూములు, నివాస స్థలాలు, భవనాలు తదితర అన్ని రకాల స్థిరస్తులపై హక్కులను నిర్ధారించి, టైటిల్ రిజిస్టర్ నమోదు చేసే అధికారాన్ని రాజకీయ నాయకుల కనుసన్నలలో మెలిగే రెవెన్యూ అధికారులకు కట్టబెట్టారని విమ ర్శించారు .వాస్తవానికి భూమి హక్కుల నిర్ధారణ న్యాయ పరిధి లోని అంశం అన్నారు. దీనిని సివిల్ కోర్టులలో సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం విచారించి చట్టపరమైన తీర్పు మరియు డిక్రీ ద్వారా నిర్ధారించాలన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గమైన జీవో తీసుకువచ్చి ప్రజల ఆస్తుల వ్యవహారాన్ని తమకు అనుకూలమైన రాజకీయ నాయకుల గుప్పిట్లో పెట్టుకోవాలనే కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. ప్రజల ఆస్తుల హక్కులను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికారాన్ని చలాయించే విధంగా ప్రభుత్వం చట్టం చేసింది అన్నారు. ఇంకో విషయం ఏమిటంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తూ న్యాయవ్యవస్థలో అధికార చోరపాటుకు అవకాశం కల్పిస్తున్న ప్రజా వ్యతిరేక, చట్ట వ్యతిరేకమైన ఏపీ భూహక్కుల చట్టం 2002ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. టైటిల్ వివాదాలను కేవలం రెవెన్యూ అధికారులకు మాత్రమే నిర్ణయాధికారం కట్టబెట్టేలా చట్టం తేవడం చట్టాలను నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ఎవరినైనా అధికారిగా నియమించవచ్చు, ఈ చట్టం వలన యాజమాన్య హక్కులు రాజకీయ నాయకుల కనుసన్నలలో వుండే రెవెన్యూ అధికారుల వ్యవస్థ చేతులలో బందీ అయి ఉంటుందని, ఇది కేవలం ప్రజల ఆస్తులను చట్టపరిధి లోనికి పోకుండా తమ గుప్పెట్లో పెట్టుకోవటానికే ప్రభుత్వం ఈ విధమైన నల్ల చట్టాన్ని తీసుకువచ్చిందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టం వలన యాజమాన్య హక్కులకు ప్రమాదం రాబోతున్నదని, సివిల్ చట్టాలు నిర్వీర్యమైపోయే ప్రమాదం ఏర్పడనున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజల ఆస్తులపై భూ యాజమాన్య హక్కులపై రాజకీయ నీడ పడిందని, చట్టాలను సర్కార్ తన గుప్పిట్లో తెచ్చుకుంటుందని అందుకే న్యాయవాదుల రాష్ట్రవ్యాప్త పోరాటమని వారు అన్నారు .ఈ విషయమై హైకోర్టులో సైతం న్యాయ పోరాటం చేస్తామని ,అలాగే ఈ నల్ల చట్టం విషయంలో ప్రజలను చైతన్య పరుస్తామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి నల్ల చట్టాన్ని, చీకటి జీవోను ఉప సంహరించుకోవాలని, లేకుంటే పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాగా నిరాహార దీక్షా శిబిరాన్ని సీనియర్ న్యాయవాదులు జవ్వాదీ. విజయ్ కుమార్, పాలకాయల వేణు, గుజ్జర్లపూడి జాన్ బాబు, కట్టె పోగు.కోటేశ్వరరావు రెంటాల. రాజేష్, ఆనంద్, బార్ అసోసియేషన్ సెక్రటరీ బేతపూడి నాయడమ్మ, ,భారతీదేవి, శ్రీనివాసరావు, లంకపల్లి పెద్ద బుజ్జి ,కూరపాటి అంబేద్కర్, కూర్మాల దుర్గాప్రసాద్, కెవి దుర్గాప్రసాద్, సూరబోయిన మురళీకృష్ణ, అరికె కోటి రామ్మోహన్ రెడ్డి, దండా కిషోర్, వంగర కిషోర్, అమర్నాథ్, తలసిల మధుసూదనరావు, రత్న కిషోర్, బుల్లా విజయ రాఘవ, దాసరి. సురేష్, నెమలికంటి రజని, పద్మ కళ్యాణి, తోట నరసింహారావు లెవిన్, శీలం. చైతన్య, చిన్న వెంకటస్వామి రత్న కిషోర్ ఇంకా పలువురు న్యాయవాదులు సందర్శించి దీక్షలకు మద్దతు పలికారు.

## సీఎం జగన్ హామీలన్నీ "అందని ద్రాక్ష నే : రావిపాటి సాయి కృష్ణ విమర్శ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జాబ్ క్యాలెండరు -2024 ఇవ్వలేదని ప్రభుత్వాన్ని ఎండగడుతూ తెలుగుయువత. మంగళవారం వినూత్న నిరసన చేపట్టింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇస్తామన్న ఉద్యోగాలు , జాబ్ క్యాలెండర్లు మెగా డిఎస్సి లన్ని అందని ద్రాక్ష లే అంటూ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో భారీ ద్రాక్ష పండ్ల గుత్తులకు " జాబ్ క్యాలెండరు -2024 ఎక్కడ మెగా డిఎస్సిలు ఎక్కడ అని వ్రాసి ఉన్న ఫ్లకార్డులు అమర్చి వైకాపా ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి జగన్ ఇస్తామన్న ఉద్యోగాలన్నీ అందని ద్రాక్షలే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అందుకునే ప్రయత్నం చేస్తూ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన జాబ్ క్యాలెండరు మెగా డిఎస్సి హామీలను ఒక్కరోజుకూడా ముఖ్యమంత్రి జగన్ పట్టించుకున్న పాపాన పోలేదు. ఉద్యోగాలు భర్తీ పైన జగన్ హామీలన్నీ అందని ద్రాక్షగానే మారిందని జగన్ అధికారం వచ్చాక ఎపిపిఎస్సి ద్వారా పట్టుమని పది వేల ఉద్యోగాల్లో కూడా భర్తీ చెయ్యలేదని అటూ ఇటుగా కేవలం 5వేల ఉద్యోగాలే భర్తీ చేసారు గాని చివరకు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసి



వాలంటీర్లను నియమించి అవే ఉద్యోగాలని ప్రచారం చేసుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే మెగా డిఎస్సిలు నిర్వహించి 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఊదరగొట్టి ఒక్కటంటే ఒక్క పోస్టు భర్తీ చెయ్యలేదని రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు డిఎస్సి కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి రాడానికి వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నో మోసపూరితమైన వాగ్దానాలు చేసి సమాజంలో అధిక సంఖ్యకులుగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువకులు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉన్నారు వైసిపి పార్టీ అధికారంలోకి వస్తే వారందరికీ ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నాలుగున్నర సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వకపోవడం వలన దాదాపుగా 1345 మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నారు దీనికి జగన్ మోహన్ రెడ్డి కారణం కాబట్టి చనిపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని బేశరత్తుగా కేటాయించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలతో ముఖ్యమంత్రి మీ బిడ్డని కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి మదమంచి శ్రీనివాస్ రావు,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిది బాజీ వెంకట రావు ,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు,కార్యదర్శి పటాన్ అథావుల్లా ఖాన్, గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, గుంటూరు పశ్చిమ కార్యదర్శి కోలా మల్లికార్జునరావు,టిడిపి నేతలు అమర్నాద్,కొల్లి నాగుల్,-మచ్చు దేవా ,షేక్ సుభాని,షేక్ ఉమాయున్ ,తెలుగుయువత నేతలు చిక్కాల శివరామ కృష్ణ,షేక్ రఫీ,శేషాద్రి సాంబ శివరావు,శొంఠినేని అనిల్,బుల్లా కుమార్ బాబు,పొట్లూరి వెంకటేశ్వరావు,సన్నపు ఆదిత్య రెడ్డి,చింతా వినోద్,సింగు నాగమల్లేశ్వర రావు, ఉపేంద్ర, జి పుష్ప రాజు యువత పాల్గున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 పై సమీక్ష

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమమునకు సంబందించి మంగళగిరి కార్యాలయములో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంటిఎంసి కమిషనర్ వి నిర్మల్ కుమార్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వి.హెచ్.సి/యు.పి.హెచ్. సి/వై.యస్.ఆర్ క్లినిక్ ల నందు ప్రజల ఆరోగ్య పరిస్థితులపై డోరు టు డోరు సర్వే చేసి హెల్త్ క్యాంపులను నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. అదే విధముగా కార్యక్రమ నిర్వహణకు సంబందించిన ఏర్పాట్ల పై సిబ్బందికి సూచనలు జారీ చేశారు. రేపటి నుండి ఐదవ తేది వరకు జరిగే క్యాంప్ లు బాపనయ్య నగర్ , నిడమర్రు-1,ప్రాతూరు సచివాలయము నందు నిర్వహించటం జరుగుతుందన్నారు. సమావేశంలో డీఈఈ కృష్ణారెడ్డి, ఎంపి ఈహెచ్వో వెంకటేశ్వరరావు, వైద్యులు, మున్సిపల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డొక్కా చూపు కాంగ్రెస్ వైపు



తుళ్లూరు మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా వైసిపి అధ్యక్షులు,మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తిరిగి కాంగ్రెస్ గూటికి చేరతారా..అన్న చర్చ నియోజక వర్గంలో జోరుగా సాగుతోంది. వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో డొక్కా కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న మాటలు నియోజకవర్గంలో వినబడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు వైయస్ షర్మిల చేపట్టే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో డొక్కా కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారం బలం చేకూరుతుంది.డొక్కా తాడికొండ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.ఈ విషయాన్ని ఆయన పలుమార్లు బహిరంగంగానే వెల్లడించారు.తనకు టికెట్ కేటాయిస్తే తాడికొండ స్థానాన్ని గెలిచి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తానని చెబుతూ వచ్చారు. అయితే వైసీపీ అధిష్టానం చివరి దశలో ఆయన ఆశలపై నీళ్లు చల్లింది. పత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమించింది. అధిష్టానం నిర్ణయం డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది.అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని డొక్కా జీర్ణించుకోలేక పోతున్నారు.కాంగ్రెస్ తరపున తాడికొండ అసెంబ్లీ స్థానం నుంచి 2004,2009 లో వరుసగా రెండు పర్యాయాలు డొక్కా ఎమ్మెల్యేగా గెలవటమే కాకుండా రాష్ట్ర విభజనకు ముందు వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో సెకండరీ విద్యాశాఖ మంత్రిగా, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఆయన ఎన్నికలకు దూరంగా ఉన్నారు. తరువాత టిడిపిలో చేరిన డొక్కా 2019లో పత్తిపాడు ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. వైసిపి విజయం సాధించి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక టిడిపి తరపున ఎమ్మెల్సీ గా ఉన్న డొక్కా ఆ పార్టీ వీడి వైసిపిలో చేరారు.తిరిగి ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు.ప్రస్తుతం వైసిపి గుంటూరు జిల్లా వైసిపి అధ్యక్షులు గా ఉన్న డొక్కా ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తనకు నియోజకవర్గంలో పలుకుబడి ఉందని,టికెట్ కేటాయిస్తే తప్పక గెలుస్తానన్న ధీమాలో ఉన్నారని ఆయన వర్గీయులు చెబుతున్నారు.అధిష్టానం సుచరితను తెరపైకి తీసుకురావడంతో డొక్కా ఢీలా పడిపోయారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో వైసిపి చేపట్టిన బస్సు యాత్రలో డొక్కా తన ఆవేదనను బహిరంగ సభలో వెల్లడించారు.2023 ఆగస్టు 19న నియోజక వర్గ సమన్వయకర్తగా తనను నియమించిన అధిష్టానం 24వ తేదీన (వారం లోపే) తొలగించిందని వాపోయారు. ఎమ్మెల్యే అభ్యర్థి నీవేనని సీఎంతో సహా పార్టీ పెద్దలు చెప్పారని,వారితో మాట్లాడే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. నియోజకవర్గంలో కొంతమంది రెడ్డి సామాజిక వర్గం వ్యతిరేకించడంతో అధిష్టానం తనను ఏమాత్రం సంప్రదించకుండా ఏకపక్షంగా నియమించడం మింగుడు పడటం లేదని ఆయన సన్నిహితులు అంటున్నారు. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని అందరూ ఆమోదించాలని, తాను సుచరితకు మద్దతుగా పనిచేస్తానని పైకి చెబుతున్నా జరుగుతున్న పరిణామాల పట్ల డొక్కా లోలోపల మధన పడుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఎంతో మాట్లాడే అవకాశం కల్పించాలన్న డొక్కా అభ్యర్థనపై పార్టీ పెద్దలనుంచి ఇప్పటివరకు సమాధానం రాలేదు. ఈ పరిణామాలతో నిరాశ నిస్పృహలకు లోనైన డొక్కా కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వెళతారన్న ప్రచారం క్రమేపీ బలం పుంజుకుంటోంది.రాజధాని అమరావతి ప్రాంతంలో తాడికొండ, మంగళగిరి నియోజక వర్గాలు ఉన్నాయి.మంగళగిరి వైసిపి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డిని కాదని టిడిపి నుంచి వచ్చిన గంజి చిరంజీవిని వైసిపి అధిష్టానం సమన్వయ కర్తగా నియమించింది.దీంతో పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన రామ కృష్ణారెడ్డి తాను వైఎస్ షర్మిల వెంట ఉంటానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో డొక్కా కూడా రామకృష్ణారెడ్డి లాగానే కాంగ్రెస్ వైపు చూసే అవకాశాన్ని కొట్టి పారేయలేమన్న ప్రచారం జరుగుతోంది. అయితే డొక్కా మాత్రం కాంగ్రెస్ లో చేరే విషయమై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. జరుగుతున్న పరిణామాలపై ఆచి తూచి వ్యవహరించాలని, కొంత కాలం వేచి చూడాలని డొక్కా భావిస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెప్పుకుంటున్నారు

# టిడిపి విజయం ఖాయం... బూర్ల

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం అని పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బూర్ల రామాంజనేయులు అన్నారు. గ్రామాల పర్యటనలో భాగంగా గుంటూరు రూరల్ మండలం పెద్ద పలకలూరు డివిజన్లోని జన్మభూమి నగర్లో మంగళవారం రాత్రి "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందో అని వివరించినారు. సామాన్యుడు బతకాలి అంటే జగన్మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గపు ప్రభుత్వం పోయి... చంద్రబాబునాయుడు లాంటి ప్రజల



ప్రభుత్వం రావాలని తెలియజేశారు. అలాగే స్థానిక ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరు శ్రీనివాస్ రావు, జనసేన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ఇమ్మడి లీలా మల్లేశ్వరరావు, గంధం సురేష్, పలకలూరు డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్, తెల్ల మేగల రమేష్, ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు

# 27 మందితో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిల రెండో జాబితా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సుదీర్ఘకసరత్తు తర్వాత వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిల రెండో జాబితా విడుదలైంది. 27 మందితో కూడిన జాబితాను వైకాపా కేంద్రకార్యాలయం మంగళవారం రాత్రి విడుదల చేసింది. రీజినల్ కోఆర్డినేటర్లతో చర్చించిన అనంతరం రెండో జాబితాను సీఎం జగన్ ఖారారు చేశారు. గుంటూరు ఈస్ట్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె షేక్ నూరి ఫాతిమా పేరును సీఎం జగన్ ప్రకటించారు గుంటూరు ఈస్ట్ నుంచి ముస్లిం మహిళకు జగన్ ఛాన్స్ ఇవ్వటం చెప్పుకోదగ్గ విశేషం. తొలి నుంచి నూరి ఫాతిమా పేరు వినిపిస్తూనే ఉంది. దీంతో ఆమె గత మూడు నెలల నుంచి తన తండ్రి ముస్తఫా వెంట. తిరుగుతూ నియోజకవర్గ మొత్తం ఆకలింపు చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 27 నియోజకవర్గాల్లో వైకాపా ప్రకటించిన అభ్యర్థుల జాబితా ఇలా ఉంది. మునిపెన్నడూ లేనివిధంగా గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్ నియోజకవర్గాలకు సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి రెండు స్థానాలనూ. ఇద్దరు మహిళలకు కేటాయించడం విశేషం. ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని పేరు ప్రకటించారు. ప్రస్తుతం ఆమె చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తిరుపతి - భూమన అభినయ రెడ్డి, పిఠాపురం - వంగా గీత, రాజమండ్రి సిటీ - మార్గాని భరత్, ప్రత్తిపాడు -వరపుల సుబ్బారావు, రామచంద్రాపురం - పిల్లి సూర్యప్రకాశ్, మచిలీపట్నం - పేర్ని కృష్ణమూర్తి, రాజాం - తాళ్ల రాజేష్, అనకాపల్లి - మలసాల భరత్ కుమార్, పాయకరావుపేట - కంబాల జోగులు, పి.గన్నవరం - వేణుగోపాల్, రాజమహేంద్రవరం రూరల్ - చెల్లుబోయిన వేణు, పోలవరం -తెల్లం రాజ్యలక్ష్మి, కదిరి - మక్బూల్ అహ్మద్, చంద్రగిరి - చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పెనుకొండ - కె.వి.ఉషాచరణ్, కల్యాణదుర్గం - తలారి రంగయ్య, అరకు - గొడ్డేటి మాధవి, పాడేరు - విశ్వేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ - వెల్లంపల్లి శ్రీనివాస్, వియవాడ వెస్ట్ - షేక్ ఆసిఫ్, జగ్గంపేట - తోట నర్సింహం, యర్రగొండపాలెం(ఎస్సీ - తాటిపత్రి చంద్రశేఖర్, ఎమ్మిగనూరు - మాచాని వెంకటేశ్, గుంటూరు ఈస్ట్ - షేక్ నూరి ఫాతిమా

## వాహనాలు ఆపి ఆందోళన చేపట్టిన మున్సిపల్ కార్మికులు



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : న్యాయమైన తమ హక్కులను నెరవేర్చాలని 8వ రోజు మంగళవారం పొన్నూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ నేపద్యంలో మున్సిపల్ అధికారులు వ్యర్ధాలను తొలగించేందుకు ప్రత్యామ్నాయంగా బీహార్ కార్మికులను రంగంలోకి దింపి వ్యర్ధాలు తొలగించే క్రమంలో మున్సిపల్ కార్మికులు వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలన్నారు. రోడ్డుపై బైఠాయించారు.

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్ రెడ్డి : మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎన్నో కొత్త పరిశ్రమలు వచ్చాయని యువతకి ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా ఇంచార్జి మహమ్మద్ న సీర్ మంగళవారం అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాయమాటలతో జగన్ రెడ్డి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఈరోజు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య కారణమయ్యాడని యువత ఉద్యోగాలు లేక కూలి పనులకు వెళ్తున్నారని ఎంతో కష్టపడి చదివించుకున్న పిల్లలు ఉద్యోగాలు లేక అవస్థలు పడుతుంటే తల్లిదండ్రులు బాధపడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకి ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువత అందరూ ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లెపోగు రమేష్, వెల్చురి కిరణ్, రమాదేవి, ఖాసీం బాబు, విజయ్ బాబు,బుజ్జా శ్రీనివాస్ రావు, నల్లపూనేని రమాదేవి, లింగాల వెంకటేశ్వేరావు, యడ్లపాటి శ్రీను,సాంబశివరావు, అప్పారావు, కిషోర్ జనసేన నాయకులు :- సయ్యద్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆకుల మృతి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా మంచి గుర్తింపు పొందిన ఆకుల మనోహర్ గుప్త మంగళవారం మృతి చెందారు. ప్రస్తుతం ఆయన గుంటూరులో నేటి దినపత్రిక సూర్య లో రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. సుదీర్ఘకాలం జర్నలిజం లో మంచి అనుభవం గడిచిన మనోహర్ గుప్త పత్రికల్లో అనేక చక్కటి కథనాలు రాసి గుర్తింపు పొందారు. గత కొంతకాలం నుంచి ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యంతో ఉన్న జర్నలిజంపై ఉన్న మక్కువతో నేటి దినపత్రిక సూర్యకు చక్కటి వార్తలు అందజేశారు. పలు పత్రికల్లో కూడా ఆయన పనిచేసి మంచి జర్నలిస్టుగా గుర్తింపు పొందారుమనోహర్ మృతి పట్ల జర్నలిస్ట్ సంఘాలు, జర్నలిస్టులు పలువురు సంతాపం తెలిపారు, ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటుని పలువురు ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

## ప్రత్యామ్నాయ మార్గాలతో వ్యర్థాలు తొలగించండి



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో గత 8 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతూ పట్టణ ప్రజలకు తీవ్ర ఆటంకంగా మారింది. మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చెత్తను తొలగించడం లేదని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

## టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి: న్యాయవాదులు నిరసన



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని రద్దు చేయాలని పొన్నూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు ముందు నిరసన చేపట్టారు. ఏపీ టైటిలింగ్ యాక్ట్ వలన ఆస్తి వారసత్వ హక్కులు రద్దు అవటంతో పాటు ప్రజల ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలోకి వెళతాయని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపుమేరకు నిరసన చేపట్టినట్లు అసోసియేషన్ నాయకుడు నత్తల వర్ధన్ మీడియాకు తెలిపారు.

## చంద్రశేఖరరావు సేవలు అమూల్యం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లాలో ఎఆర్ డిఎస్పిగా పని చేసి ఏలూరు జిల్లాకు బదిలీపై వెళుతున్న ఎఆర్ డి యస్.పి చంద్రశేఖరరావుకు పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన్ని జిల్లా యస్.పి ఆరిఫ్ హాఫీజ్ మరియు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ ఇతర ముఖ్య అధికారులు ఘనంగా సత్కరించారు. కచ్చితత్వం, ముందు చూపు ధోరణితో ఆరోగ్య సహకరించక పోయిన సమర్ధవంతంగా విధులను ఎఆర్ డి ఎస్ పి చంద్రశేఖర్ రావు నిర్వహించారని ఎస్పీ అభినందించారు. గుంటూరు జిల్లాలో సుమారు మూడు సంవత్సరాల పాటు బాధ్యతలు స్వీకరించిన ఎఆర్ డి ఎస్ పి శ్రీ చంద్ర శేఖర్ రావు గారు కోవిడ్ సమయంలో తన క్రింది స్థాయి సిబ్బందికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను డ్యూటీ విషయంలో చాల చక్కగా విధులు నిర్వహించారని అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ తెలిపారు. అనంతరం ఎఆర్ విభాగం నుంచి ఆర్ ఐలు రాజారావు, రమేష్ కృష్ణన్, రాఘవయ్య ఇతర ఆర్ యస్ ఐ లు మాట్లాడుతూ చాలా సందర్భాల్లో అనేక ముఖ్యమైన డ్యూటీ లలో డియస్పీ గారితో చిరు నవ్వుతో సరదాగా కలిసి మెలిసి సమన్వయంతో విధులు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మెరుగైన వైద్యసేవలు అందించాలన్న మహోన్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యారోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. మంగళవారం గుంటూరు రూరల్ మండలంలోని చినపలకలూరు గ్రామంలోని పంచాయితీ కార్యాలయం అవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి విడదల రజని, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ బాలాజీ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 13,818 వైద్య శిబిరాలను నిర్వహించబోతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం వారానికి రెండేసి చొప్పున వైద్య శిబిరాలు జరుగుతాయని పేర్కొన్నారు. పట్టణాల వారీగా కూడా ప్రతి వారానికి రెండేసి సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వార్డు సచివాలయాల పరిధిలో ప్రతి వారంలో బుధవారం, గురువారం ఈ శిబిరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇలా మొత్తం 13,818 వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. మొత్తం 10,032 గ్రామ సచివాలయాలు, 3,786 వార్డు సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తీసుకురావడం, ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో వీరికి పరీక్షలు జరిగేలా చూడటం, ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్న వారిని పెద్ద పెద్ద ఆస్పత్రులకు పంపి ఉచితంగా వైద్యం అందేలా చేయడం ఈ కార్యక్రమంలో ఒక భాగం అని వెల్లడించారు. రోగి పూర్తిగా కోలుకునే వరకు ఆ రోగిపై ఆరోగ్యమిత్ర, ఏఎన్ ఎం ల పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే చేస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా, వేగంగా అందించాలనే గొప్ప లక్ష్యంతో పనిచేస్తు ఒడటం వల్లనే ఇలాంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టగలుగుతున్నామన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో కనీవిని ఎరుగని సంస్కరణలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా అందుతున్న చికిత్సల సంఖ్యను ఏకంగా 3,257కు జగనన్న పెంచారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులను కూడా కొత్తవి మంజూరు చేసి జేఏఎస్ -2 లో భాగంగా ఇంటింటికీ తిరిగి అందజేస్తున్నామని చెప్పారు. ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చును ఏకంగా రూ.25 లక్షలకు పెంచిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. ఆరోగ్య ఆసరా అనే ఒక గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టి రోగులకు చికిత్స కాలంలో ఆర్థిక సాయం అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని చెప్పారు. రోజుకు రూ.225 చొప్పున గరిష్టంగా రూ.5వేల వరకు అందిస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని ప్రవేశపెట్టిన దేశంలోనే సంచలనాన్ని జగనన్న సృష్టించారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇళ్లకే వైద్యులు వచ్చి రోగులకు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలు, అంగన్ వాడీ స్కూళ్లలోని పిల్లలకు కూడా ఉచితంగా వైద్యం అందుతోందన్నారు. నాడు - నేడు కింద ఏకంగా రూ.17 వేల కోట్ల ను ప్రభుత్వ ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ నర్సింహం, డీఎంఅండ్‌హెచ్‌వో శ్రావణ్ బాబు, ఆర్డీవో శ్రీకర్, జెడ్పీటీసీ తుమ్మల సుబ్బా రావు, ఎంపీపీ ఇంటూరి పద్మావతి, సర్పంచి ఎద రుపాక వెంకట్, ఎంపీడీవో ఆదినారాయణ, తహశీల్దారు సాంబశివరావు, గ్రామ పెద్దలు, వైద్యా ధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా అభ్యంతరాలు లేకుండా ప్రచురిస్తాం : కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ తాజాగా విడుదల చేసిన రీ షెడ్యూల్ మేరకు డిసెంబర్ 9 వరకు అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను జనవరి 12లోపు క్షేత్ర స్థాయి విచారణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ రివైజ్డ్ మార్గదర్శకాల మేరకు ఈ నెల 22న ఓటర్ల ఫైనల్ జాబితా విడుదల అవుతుందని, ఈ నెల 12 లోపు డ్రాఫ్ట్ రోల్ పై అందిన అన్ని ఫిర్యాదులు, ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయడానికి బిఎల్ఓలు యాక్షన్ ప్లాన్ ఇచ్చామని తెలిపారు. నూతనంగా ఫారం-6 ద్వారా ఓటు దరఖాస్తు చేసే వారు సరైన ధ్రువ పత్రాలు ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలకు భాధ్యులవుతారని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయి పరిశీలనకు బిఎల్ఓలకు పంపాలని ఆదేశించారు. పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీలు)/డిఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు) ఉన్న ఓటర్లకు ఫార్మేట్-ఏ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేశామని, ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉంచాలో/తొలగించాలో కన్ఫర్మేషన్ లెటర్ ద్వారా తెలియచేయాలన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు సాంబశివరావు, పద్మ, రాజకీయ పార్టీలైన టిడిపి నుండి ఓంకార్, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, ఆమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి జాని భాష పాల్గొన్నారు.

# మంగళగిరిని నెం.1గా చేద్దాం...కలిసిరండి



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరిని రాష్ట్ర స్థాయిలో నెం.1గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని, అందరూ తమవంతు సహకారం అందిస్తేనే అది సాధ్యమవుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉండవల్లికి చెందిన కాపు సామాజికవర్గ ప్రముఖులు శింగంశెట్టి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వెంకటేశ్వర ఫైనాన్స్, సీఫుడ్స్, రెస్టారెంట్ వంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండవల్లి పట్టణ వాసులకు సుపరిచితులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అన్నిసామాజిక వర్గాల వారికి చెందినదని, సమాజంలో అందరూ ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3వేల కోట్లు ఖర్చుచేయడంతోపాటు కాపు భవనాలకు నిధులు, విదేశీ విద్య అమలు చేశారని తెలిపారు. అదేవిధంగా కాపులకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కాపుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. అనంతరం తాడేపల్లి 17వవార్డుకు ప్రముఖ వైద్యులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావును ఆయన నివాసంలో కలిశారు. గౌడ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ పలగాని శ్రీనివాస రావు నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. తాడేపల్లి రోటరీ క్లబ్ లో కీలకసభ్యుడిగా ఉంటూ సామాజికసేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తర్వాత 15వవార్డుకు చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్, ఆంధ్రప్రభ పాత్రికేయుడు తాడిబోయిన నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. యాదవ సామాజకవర్గానికి చెందిన నాగేశ్వరరావు గత పాతికేళ్లుగా తాడేపల్లిలో టీచర్ గా, విలేకరిగా సుపరిచితులు. ప్రస్తుతం ఏపియు డబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పాత్రికేయుల గొంతునొక్కే చర్యలకు పాల్పడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అందరినీ తాము సమానంగా గౌరవించామని చెప్పారు. మంగళగిరి అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా యువనేత లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# అనుభవమున్న సంస్థతో రసాయన విపత్తు నిర్వహణ ప్రణాళిక



## చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ లిమిటెడ్‌కు ప్రణాళిక రూపకల్పన బాధ్యతలు

## పారిశ్రామిక అత్యవసర స్పందన కమిటీ (ఐఈఆర్‌సీ) సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 2, మేజర్ న్యూస్ :** జిల్లాకు సంబంధించి పరిశ్రమల్లో రసాయన విపత్తు నిర్వహణకు సంబంధించి అనుభవమున్న సంస్థతో ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళిక(ఓఈపీ)కు రూపకల్పన చేయనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన పారిశ్రామిక అత్యవసర స్పందన కమిటీ (ఐఈఆర్‌సీ) సమావేశం జరిగింది. జిల్లాకు సంబంధించి ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పనపై వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులు సభ్యులుగా గల కమిటీ చర్చించింది. ప్రణాళిక రూపకల్పనకు కొటేషన్లు సమర్పించిన సంస్థలు అందించిన నివేదికలను కలెక్టర్ డిల్లీరావు.. ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రణాళిక రూపకల్పన బాధ్యతలను చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ లిమిటెడ్ (చెన్నై)కు అప్పగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లాలో భారీ ప్రమాదాలు జరిగేందుకు అవకాశమున్నవి (మేజర్ యాక్సిడెంట్ హాజార్డ్స్) ఎనిమిది పరిశ్రమలు ఉన్నాయని.. పరిశ్రమల్లో రసాయన విపత్తు సంభవిస్తే పరిశ్రమకు లోపల, బయట ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుకల్పించే ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని.. అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం తదితరాల ఆధారంగా ప్రణాళిక రూపకల్పనకు చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ లిమిటెట్‌ను కమిటీ ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రమాదకర రసాయనాల ఉత్పత్తి, నిల్వ, దిగుమతికి సంబంధించిన రూల్స్, 1989 (2000లో సవరణ) ప్రకారం ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళికను రూపొందించనున్నట్లు వివరించారు. పరిశ్రమలు, వాటి కార్యకలాపాలు, వాటికి అవసరమవుతున్న రసాయనాలు, వాటి రవాణా, నిల్వ ఏర్పాట్లు, రసాయన యూనిట్ల భద్రతతో పాటు విపత్తులు సంభవిస్తే వాటి ప్రభావం ఎలా ఉంటుందనే దానిపై సమగ్ర ముప్పు విశ్లేషణ ఆధారంగా ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ముసాయిదా ప్రణాళిక ఆధారంగా మాక్‌డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని.. ఆ తర్వాత తుది ప్రణాళికను ఖరారు చేయనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో డీఎఫ్‌వో ఏవీ శంకరరావు, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ టి.రాజు, ఐవోసీఎల్ టెర్మినల్ (కొండపల్లి) ప్లాంట్ హెడ్ ఐ.శ్రీనివాస్, బీపీసీఎల్ ప్లాంట్ హెడ్ సుభాష్ చందు, హెచ్‌పీసీఎల్ టెర్మినల్ (కొండపల్లి) ప్లాంట్ హెడ్ బి.రాజశేఖర్, ఎన్‌టీటీపీఎస్ (కొండపల్లి) ప్లాంట్ హెడ్ ఎం.నాగబాబు, ఐవోసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ హెడ్ బి.రామారావు, గెయిల్ ఇండియా ప్లాంట్ హెడ్ ఎం.శ్రీనివాసులు, హెచ్‌పీసీఎల్ ప్లాంట్ హెడ్ ఎం.నితిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎం.డీ.ఆర్.కె ఏజెంట్ గా చుండూరు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎం.డి. ఆర్.కె ఏజెంట్‌గా చుండూరు నిరూప్ అర్హత సాధించినట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎల్.ఐ.సి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు ఎక్కువ భీమా వ్యాపారం ఎల్.ఐ.సిలో చేసి గౌరవ ప్రధమైన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎం.డి.ఆర్.కె ఏజెంట్) ప్రతి సంవత్సరం అమెరికాలో జరిగే సమావేశంలో పాల్గొనే అర్హత చుండూరు నిరూప్ సాధించారని అన్నారు. ఈ సందర్భంగా నిరూప్ దంపతులను దుసాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సాయిరామ్ కిరణ్, డెవలప్‌మెంట్ అధికారి శివ రంగారావు, ఎల్.ఐ.సి అధికారులు, తుంగల వెంకటగిరి, ఏజెంట్లు పాల్గొని నిరూప్ దంపతులను సత్కరించారు.

## గుంటుపల్లి పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య సురక్ష



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామం పంచాయతీ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 విడత కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ పాలడుగు జ్యోత్స్ మాట్లాడుతూ ప్రజలకు విద్యా,వైద్యం అనేవి ఖర్చుతో కూడిన అవసరం కాబట్టి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు విద్య వైద్యం దగ్గర చేయాలనే దృఢ సంకల్పంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు నాడు నేడు, జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలకు తెలియజేశారు. ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత కాలంలో జబ్బుల బారిన పడే వారి సంఖ్య పెరిగిపోతోందన్నారు. తినే ఆహారం, జీవన విధా నంలో మార్పులు, మానసిక ఒత్తిడి ఇలా రకరకాల కారణాల వల్ల అనారోగ్యా నికి గురవుతున్నారన్నారు. మెరుగైన వైద్యం అవసరమని భావిస్తే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా చేస్తున్నట్లు వెల్లడించారు. అందరూ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామ ప్రెసిడెంట్ కవిత ఇబ్రహీంపట్నం ఎంపీడీవో రామకృష్ణ నాయక్ , ఇబ్రహీంపట్నం ఈ.ఓ.పి అర్.డి మనోజ,గుంటుపల్లి పంచాయతీకార్యదర్శి మునేస్వరారావు, గుంటుపల్లి వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య రంగంలో సరికొత్త వైద్య విప్లవం

## వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుర్రి ప్రతాప్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తోలుకోడు గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష' రెండవ విడుత కార్యక్రమం పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఓబుల రెడ్డి దుర్గా రెడ్డి, వైసీపీ నాయకులు బుర్రి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రతి పౌరుడి ఆరోగ్య భాద్యతను జగనన్న ప్రభుత్వం భుజాన వేసుకుంది పేదలందరికీ ఆరోగ్యం హక్కుగా అందాలన్న లక్ష్యంతో గ్రామాల్లోనే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది నేటి నుంచి రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమైంది. అనారోగ్య కారణాలతో పేదలు ఇబ్బంది పడకూడదని అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి "జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం" ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ వైద్య బృందాలను పంపి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించే ఏర్పాటు చేశారు. ఏపీని ఆరోగ్యాంధ్రప్రదేశ్ మార్చాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు వైద్యం కోసం మారుమూల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నుంచి వైద్యాన్ని వారికి ఇంటి వద్దే అందించేలా చేశారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సర్కారు అండ కల్పించింది రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష



కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది ఇప్పటికే ప్రతి ఇంటినీ జల్లెడ పట్టిన వైద్య సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ప్రస్తుతం గ్రామాల పరిధిలో మెడికల్ క్యాంపులు వద్ద వైద్య సేవల్ని కొనసాగిస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చంద్రాల వైసీపీ నాయకులు గంగాధర్ తోలుకోడు గ్రామ సర్పంచ్ ఒబుల రెడ్డి దుర్గా రెడ్డి, సొసైటీ ప్రసిడెంట్ జగదీశ్ బాబు, వైద్య అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి, ఏ.ఎన్.ఎం లు పాల్గొన్నారు.



## 2వ విడుత ఆరోగ్య సురక్ష

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ విడుత రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయ్యింది. మంగళవారం మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి అధ్యక్షతన నిర్వహించారు. వైద్యులు గ్రామంలోని పలువురికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా నిరుపేదలకు ఇంటి వద్దే వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటి సర్వేలు నిర్వహించి బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయడం జరుగుతుందని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే తలమానికంగా మారిందన్నారు. కేవలం పేదలను దృష్టిలో పెట్టుకుని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వాలంటరీ వ్యవస్థ ద్వారా బాధితులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో హుండీ దొంగతనం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో నగదు మాయం అవుతున్నట్లు ఆలయ చైర్మన్ గుర్తించారు గతంలో భక్తులు సమర్పించే కానుకలను హుండీకి అట్టముక్కలు అడ్డంపెట్టి ఆసాదులే తస్కరించిన సంఘటనలు ఉన్నాయని ఈ తరుణంలో సిసి కెమెరాలు ఉన్నప్పటికి హుండీలోని నగదు మాయం కావడంతో ఇదే సమయంలో మంగళవారం ఆలయ సమీపంలో ఉన్న భక్తురాలుకు పూనకం రాగా అమ్మవారి ఆలయంలోని హుండీలో సొత్తు దొంగిలించబడుతుందని, ఆలయాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ చెప్పడంతో అప్రమత్తం అయిన రామదాసు, ఆలయ కమిటీ సభ్యులు హుండీలోని నగదు తస్కరనకు గురౌతున్నట్లు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీలోని నగదును ఆలయ ఆసాదు తస్కరించిన సంఘటన చోటుచేసుకుంది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు ఈ సంఘటనపై పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు ఆలయంలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించగా ఆలయ ఆసాదు అయిన అవనిగడ్డ నాగభూషణం హుండీలోని నగదును రెండు పర్యాయాలు తస్కరించినట్లుగా గుర్తించారు. ఆలయ ఆసాదు అయిన నాగభూషనం తన వంతు కానప్పటికి అవనిగడ్డ ప్రసాద్ వంతులో ఆలయంలో రాత్రి సమయంలో నిద్రిస్తూ ఈ సంఘటనకు పాల్పడినట్లు గుర్తించారు. రామదాసు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తామని రామదాసుకు హామీ ఇచ్చారు. ఈ సంఘటన అవనిగడ్డలో దవానంలా వ్యాప్తి చెందడంతో ఈ సంఘనపై ఆసాదులపై తగు చర్యలు తీసుకుని వారి వంతులను కూడా ఆలయంలో లేకుండా చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## అన్నపరెడ్డి ఆరోగ్య పరిస్థితులను ఆరా తీసిన మండలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ సమితి అధ్యక్షులు, మాజీ లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నపరెడ్డి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. మంగళవారం 6 వ వార్డులోని అన్నపరెడ్డి సత్యనారాయణ ఇంటికి మండలి బుద్ధప్రసాద్ వెళ్ళి అన్నపరెడ్డికి పుష్పగుచ్చం, పండ్లు అందచేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, యలవర్తి చిన్న, అన్నపరెడ్డి హిమగిరిలు ఉన్నారు.

## తల్లితండ్రులను కడ వరకు చూడండి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్** : జన్మనిచ్చిన తల్లితండ్రులను వారి మనసు కష్టపెట్టకుండా తుది శ్వాస వరకు కంటికి రెప్పలా చూడాలని కన్యకాప రమేశ్వరి దేవస్థానం ఛైర్మన్ మామిడీ మురళి కృష్ణ అన్నారు. మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ అద్వర్యంలో రాజుపేట ఆనంద ఆశ్రమ వృద్ధాశ్రమంలో న్యూయర్ పురస్కరించుకొని కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు. నేటితరం డబ్బు మోజులో పడి తల్లితండ్రులను మరచిపోతున్నారని అది అత్యంత భాధాకరమని మామిడి మురళి అన్నారు. వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని మనం స్వాగతించాలని ఆయన అన్నారు. లీగల్ సెల్ కన్వినర్ అడ్వొకేట్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో సీనియర్ సిటిజన్‌ల కొసం తన తల్లి కోరిక మేరకు రాజుపేట లో ప్రముఖ యోగ గురువు ఘంటసాల గుర్నాధ బాబు తన కుటుంబ సభ్యులతో కలసి తన సొంత నిధులతో ఆనంద ఆశ్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ చింతక్రింద రవి మాట్లాడుతూ వృధాశ్రమాల నిర్వహణ కోసం తను వ్యక్తిగతం గాను బ్యాంకు పరం గాను ఆర్ధిక సహాయం అందిస్తామని తెలియచేసారు. వృద్ధాశ్రమాలు సమాజ ఎదుగుదలకు అవరోధాలని అన్నారు.

## గచ్చకాయల నరేష్ బాబుకి రసాయనశాస్త్రంలో డాక్టరేట్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం మచిలీపట్నం లోని రసాయనశాస్త్ర విభాగంలో పూర్తి సమయం పరిశోధన విద్యార్థిగా పనిచేస్తున్న గచ్చకాయల నరేష్ బాబు కి సూక్ష్మ రసాయనశాస్త్రం లో చేసిన పరిశోధనలకు గాను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. జ్ఞానమణి డాక్టరేట్ పట్టాను అందించారు. ఈ పరిశోదక విద్యార్ధి "సోల్-జెల్ ఆటో కంబషన్ పద్ధతి ద్వారా కోబాల్ట్ ఫెరైట్, కోబాల్ట్ నియోడిమియం ఫెరైట్ నానోమెటీరియల్స్ యొక్క నిర్మాణ, అయస్కాంత, విద్యుద్వాహక లక్షణాలపై ఎంచుకున్న కిలేటింగ్ ఏజెంట్ల ప్రభావం" అనే అంశం పై తన పరిశోధనలను కృష్ణా విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగధిపతి డా.డి. రామశేఖర రెడ్డి పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలు గా పనిచేసి తన పరిశోధనలను ఆరు పరిశోధన పత్రాలుగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించి ఈ పట్టాను పొందారు. ఈ సందర్భంగా రసాయనశాస్త్ర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.జ్ఞానమణి, రిజిస్ట్రార్ పి.వీరబ్రహ్మాచారి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.కె. సుందరక్రిష్ణ అతని ని అభినందించారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** యువత తమ భవిష్యత్తు కోసం ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి రాజా బాబు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఓటర్లను జాగృతి చేసే స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ )కార్యక్రమాన్ని పెనమలూరు నియోజకవర్గ ఈఆర్వో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో సహా యూత్ ఐకాన్, అర్జున్ అవార్డు గ్రహీత ఏషియన్ గేమ్స్ విలువిద్యలో మూడు స్వర్ణ పతకాల విజేత, భారత ఎన్నికల సంఘం రాయబారి వెన్నం జ్యోతి సురేఖ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు ఎన్నికల సమయంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు అనేది మన అభిప్రాయం తెలియజేసే ఒక విధానం, మార్గం అని అది తెలియజేసినప్పుడే మనకు సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. మన భవిష్యత్తును నిర్ణయించేది మనం ఎలా బతకాలి అనేది ఓటు పై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ విషయం మనం తేలికగా తీసుకుంటున్నామన్నారు. బ్రిటిష్ పరిపాలన కాలంలో కొంతమందికే ఇటు వంటి సౌకర్యం ఉండేదన్నారు. పోరాటాలు చేసి అందరికీ ఓటు హక్కును సాధించుకున్నామన్నారు. కళాశాల డీన్ పాండురంగారావు మాట్లాడారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంతో ప్రయోజకులు కావచ్చుని హితవు పలికారు. తొలుత అతిథులు ఎన్సిసి క్యాడేట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఈసీఐ రాయబారి జ్యోతి సురేఖను, వారి తండ్రి సురేంద్ర ను జిల్లా ఎన్నికల అధికారి ఘనంగా సత్కరించారు. అలాగే ఓటు హక్కు ప్రాధాన్యతను చక్కగా వివరించిన సీనియర్ విద్యార్థి ప్రకాష్ ను అభినందిస్తూ జిల్లా ఎన్నికల అధికారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశలో ...

# 13,500కు పైగా వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నాం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశలో 13,500కు పైగా వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు వెల్లడించారు. మంగళవారం ఉదయం కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామ సచివాలయం వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, ప్రయోగశాల, మందుల పంపిణీ విభాగాలను పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మొదటి దశలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వారి డేటా వివరాలు కనపడుతున్నాయా లేదా కోవిడ్ రాపిడ్ పరీక్షలు, చేస్తున్నారా లేదా ఏ డాక్టర్లను శిబిరంకు రప్పించారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు సంబంధిత రోగులకు పంపిణీ చేశారా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఫోటోలు ఇవ్వని వారికి వెంటనే కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు రావని వారి నుండి ఫోటోలు సేకరించి ఈకేవైసీ చేసిన తర్వాత కొత్త కార్డులు వస్తాయని సంబంధిత లబ్ధిదారులకు వివరంగా తెలియజేయాలన్నారు. ప్రత్యేక కార్యదర్శి ప్రయోగశాలలో స్వయంగా బీపీ పరీక్షలు చేయించుకున్నారు. మొదటి దశ జగనన్న ఆరోగ్య సురక్షలో రిఫర్ చేయబడినటువంటి దీర్ఘకాలిక రోగులకు వారి వ్యాధి వలన ఆరోగ్యపరంగా కలిగే నష్టాలు, ఇబ్బందుల గురించి వివరాలు తెలియజేసి వారిని పై స్థాయి ఆసుపత్రులకు తీసుకొని వెళ్లే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 10,032 వైద్య శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లో 3,500 పైన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం 6నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి వారము ఒక మండలం చొప్పున ఆయా సచివాలయాల పరిధిలో వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మంగళవారం సగం గ్రామాలు, శుక్రవారం మిగతా సగం గ్రామాల్లో గ్రామ సచివాలయాల పరిధిలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి బుధవారము వార్డు సచివాలయాల పరిధిలో వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరాల్లో కావాల్సినంత మంది వైద్యులు ముఖ్యంగా ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య పరికరాలు యంత్రము కావలసినన్ని మందులు అన్ని సిద్ధంగా ఉంటాయన్నారు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వైద్య శిబిరంలో ఏడు రకాల పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తారని, ఆర్థోపెడిషియన్ లేదా గైనకాలజిస్ట్ జనరల్ ఫిజీషియన్ గాని ఎవరో ఒక ప్రత్యేక వైద్య నిపుణులు ఉంటారన్నారు. అలాగే కంటి వైద్య నిపుణులు కూడా రోగులను పరీక్షించడం జరుగుతుందన్నారు. దీనికన్నా అడ్వాన్సు పరీక్షలు చేయాల్సి వస్తే సమీపంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి గాని ప్రాంతీయ ఆసుపత్రికి గాని జిల్లా ఆసుపత్రికి గానీ నెట్వర్క్ ఆసుపత్రికి గాని రెఫర్ చేసి పంపడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తిస్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది నియమించడంతోపాటు కావలసిన వైద్య పరికరాలన్ని అందుబాటులో ఉన్నాయని ఎక్కడైనా సరైన వైద్యం అందించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ చిత్ర, డిఎంహెచ్వో డాక్టర్ కి గీతాబాయి డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఎంపీడీవో అనూష తాసిల్దారు ఎస్ ప్రసాద్ డి ఎల్ డి ఓ నాంచారావు వైద్యులు రసూజ చంద్రిక అంజు ఫణికుమార్ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## పెదపట్నం గ్రామ పంచాయతీలో వైయస్ఆర్ పింఛన్ల పంపిణీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి పేర్ని నాని ఆదేశాల మేరకు పేర్ని కిట్టు నాయకత్వంలో సర్పంచ్ గడిదేసి అనూష అధ్యక్షతన జగనన్న పెంచిన రూ.3000/- పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. వాలంటీర్ల ద్వారా గృహసారధులు కన్వీనర్లు పార్టీ నాయకులు పెన్షన్ ఇళ్లకు వెళ్లి నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ లబ్ధిదారుల ఆనందాన్ని అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# 6న టెక్కలి నుండి కార్మిక చైతన్య యాత్ర

**జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మిక వర్గాలకు ఇబ్బందులు**

**టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు సారథ్యంలో ఈ నెల 6వ తేదీన నుంచి టెక్కలి నుండి కుప్పం వరకు చేపట్టనున్న కార్మిక చైతన్య యాత్ర గోడ పత్రికను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మిక వర్గాలన్ని ఇబ్బందులు పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు కార్మికులు ఎంతో సంతోషంగా గడిపారు. టెక్కలి నుండి ప్రారంభం అయ్యే యాత్ర లో ప్రతి నియోజక వర్గం లో కార్మికులను కలిసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు కార్మికులు ఎంత ఆనందంగా వున్నారో గుర్తు చెయ్యాలి అని అన్నారు. అలాగే సైకో రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత కార్మికులు ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారో వారికి వివరించండి. అలాగే రేపు 2024లో గెలిచిన తరువాత కార్మికులకు అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి యువ గళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలను మా నాయకులు కార్మికులకు వివరించి వారిలో చైతన్యం తీసుకు రావడం కోసం ఈ కార్మిక చైతన్య యాత్ర చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ అశోక బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, సబ్బతి ఫణిశ్వర రావు, ప్రధాన కార్యదర్శి లు రెంటపల్లి శ్యామ్, మహంకాళి నరసింహారావు, మెకర అధిబాబు, గుంటూరు పార్లమెంటు అద్యక్షులు దొంతా నాగ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.